

# నవభూమి హైదరాబాద్

22 అక్టోబర్,2024 మంగళవారం | పేజీలు:11

www.epaper.navabhoomi.in


## రాష్ట్రం దివాళా తీసిందంటూ కాంగ్రెస్ చేస్తున్నది

# దివాళాకోరు ప్రచారమే

- ఎకానమీ అండ్ పాలిటికల్ వీక్లిలో ప్రచురితమైన
- డేటాను ప్రజల ముందుంచిన కేటీఆర్
- కేసీఆర్ సమర్ధ పాలనకు ఈ గణంకాలే సజీవ సాక్ష్యం
- వాళ్లు చేసినవన్నీ తప్పుడు, బూటకపు ప్రచారలే



**హైదరాబాద్, అక్టోబర్ 22, నవభూమిప్రతినిధి:** బీఆర్ఎస్ ప్రభుత్వం భారీగా అప్పులు చేయటంతో పాటు...ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్థం చేసిందంటూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నవన్నీ దివాళాకోరు, తప్పుడు ఆరోపణలేనని కేటీఆర్ అన్నారు. ఎకానమీ అండ్ పొలిటికల్ వీక్లిలో ప్రచురితమైన ఫైనాన్షియల్ మేనేజ్ మెంట్, అప్పుల నిర్వహణ, రిసోర్స్ మేనేజ్ మెంట్ ఇండెక్స్ సూచీలను పరిశీలిస్తే ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి సహా కాంగ్రెస్ నేతలు ఎంత తప్పుడు ప్రచారం చేస్తున్నారో అర్ధమవుతుందన్నారు. ఆర్థిక నిర్వహణలో2014-15 నుంచి 2022-23 వరకు దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉన్న ఇండెక్స్ ను కేటీఆర్ ట్విట్టర్ లో షేర్ చేశారు. అప్పుల నిర్వహణ ఇండెక్స్, రిసోర్సెస్ మేనేజ్‌మెంట్ ఇండెక్స్‌లో నూ తెలంగాణ దేశంలోనే రెండో స్థానంలో ఉంది. ఎకానమీ అండ్ పొలిటికల్ వీక్లిలో ప్రచురితమైన ఈ ఇండెక్స్ లను కేటీఆర్ ప్రజల ముందుంచారు. కేసీఆర్ గారి ఆధ్వర్యంలోని తెలంగాణ ప్రభుత్వం అద్భుతమైన ఆర్థిక నిర్వహణతో పాటు అప్పుల విషయంలో ఎంత క్రమశిక్షణగా వ్యవహరించిందో ఈ ఇండెక్స్ లోని గణంకాలే సాక్ష్యమని చెప్పారు. సత్యాలు, వాస్తవాలు ఇట్లా వుంటే.. కాంగ్రెస్ నాయకులు మాత్రం పొద్దున లేస్తే దివాలా తీసిన రాష్ట్రం అని దిక్కుమాలిన ప్రచారాన్ని చేస్తూనే ఉన్నారని మండిపడ్డారు. ఆరు గ్యారెంటీలను..420 హామీలను అమలు చేయడం చేతగాక అప్పులపై తప్పుడు ప్రచారం చేసి తప్పించుకోవాలని చూస్తున్నారన్నారు.

**కాంగ్రెస్ ది దివాళాకోరు, దిక్కుమాలిన ప్రచారం**

పదేళ్లలో తెలంగాణను అన్ని రంగాల్లో టాప్ గా నిలిపిన కేసీఆర్‌పై కావాలనే కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. అడ్డగోలుగా ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలు తీర్చటం చేతకాక కేసీఆర్ పై బురద చల్లే కుట్ర చేస్తున్నారన్నారు. రాష్ట్రం దివాళా తీసింది...బీఆర్ఎస్ భారీగా అప్పులు చేసిందంటూ కాంగ్రెస్ చేసిన ప్రచారమంతా డొల్ల అన్నది ప్రతిఒక్కరూ అర్థం చేసుకోవాల్సిన అవసరముందని ఈ సందర్భంగా కేటీఆర్ అన్నారు. రాష్ట్రం ఆర్థికంగా పరిపుష్టంగా ఉందని...దివాళా తీసిందల్లా కాంగ్రెస్ నాయకత్వం...వారి బుర్రలేనని మండిపడ్డారు. చేతకానితనాన్ని కప్పిపుచ్చుకునేందుకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పై పిచ్చి వాగుడు వాగుతూ తెలంగాణ ప్రయోజనాలను దెబ్బ తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కళ్లముందున్న వాస్తవాలను మసి పూసి మారేడు కాయ చేస్తామంటే జనం నమ్మరని చెప్పారు.

**తప్పుడు ప్రచారాలను ఎన్నోసార్లు ఎండగట్టాం**

బీఆర్ ఎస్ హయాంలో తెలంగాణ ఆర్థిక స్థితిపై కాంగ్రెస్..బీజేపీలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టేలా అనేక సార్లు పక్కా లెక్కలతో సభ బయట..వెలుపలా వాస్తవాలను వెల్లిడించామని కేటీఆర్ చెప్పారు. ఆర్బీఐ నివేదికలు, కాగ్ గణాంకాలు, ప్రధాన మంత్రి ఆర్థిక మండలి రిపోర్టులు,ఆర్థిక వేత్తల విశ్లేషణలన్నీ కూడా తెలంగాణ ఆర్థిక సౌష్టవాన్ని, పటిష్ఠతను పదే పదే నిరూపిస్తున్నప్పటికీ తప్పుడు ప్రచారాలు చేయటం శోచనీయమన్నారు. చివరికి..కాంగ్రెస్ ప్రభుత్వమే ప్రచురించిన సామాజిక ఆర్థిక నివేదికలో కూడా పదేండ్ల తెలంగాణ ఆర్థిక సత్తాను కండ్లకు కట్టే గణాంకాలను చెప్పక తప్పలేదన్నారు. ఇన్ని సత్యాలు కళ్లముందు కనిపిస్తున్నా క్షమించారని విధంగా తప్పుడు ప్రచారాలు చేశారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. చివరికి సత్యమే గెలుస్తుందన్నారు.

**రాష్ట్రాన్ని ఆర్థికంగా బలోపేతం చేశాం**

సొంత ఆదాయం సమకూర్చుకోవడంలో తెలంగాణ ఎప్పుడూ దేశంలోనే అగ్రస్థానంలోనే ఉందని కేటీఆర్ గుర్తు చేశారు. స్టేట్ ఓన్ టాక్స్ రెవిన్యూ లో టాప్ ప్లేసుల్లో వుంటూ..స్వంత కాళ్ల మీద నిలబడి స్వయం పోషక రాష్ట్రంగా ఎదిగిందిన్నారు. అప్పుల విషయంలో ఎప్పుడూ ఎఫ్ ఆర్ బీఎం పరిమితిని దాటకుండా ఆర్థిక క్రమశిక్షణ పాటించామన్నారు. జీఎస్‌డీపీలో అప్పుల నిష్పత్తి తక్కువగా ఉన్న రాష్ట్రాల సరసన తెలంగాణ నిలిచిన విషయం తెలిసినప్పటికీ తప్పుడు ప్రచారాలతో పైశాచికం పొందారన్నారు. బీఆర్ఎస్ తీసుకున్న అప్పులు కూడా దీర్ఘకాలం కావటంతో వాటిపై వడ్డీల చెల్లింపు భారం కూడా స్వల్పమేనన్నారు. రెవిన్యూ వ్యయంలో వడ్డీల చెల్లింపు శాతం అతి తక్కువగా వున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. కేసీఆర్ గారు చేసిన అప్పుల్లో సింహాభాగం మూలధన వ్యయం చేశారు. తద్వారా ఆస్తులు, సంపద సృష్టి జరిగిందని కేటీఆర్ చెప్పారు.

**అద్భుతాలు సృష్టించిన కొత్త రాష్ట్రం**

కేసీఆర్ పదేండ్ల పాలనలో రాష్ట్రం ఒక తిరుగులేని ఆర్థిక శక్తిగా అవతరించిందన్నది ఎవరూ కాదనలేని వాస్తవమని చెప్పారు. దశాబ్దాలుగా రాష్ట్రాలుగా స్థిరపడ్డ పెద్ద పెద్ద స్టేట్స్ ను తలదన్నేలా ఒక కొత్త రాష్ట్రం ఎదగడం అద్భుతమని...దేశాన్ని పోషించే ఐదారు రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటిగా నిలవటం కేసీఆర్ కృషి తో నే సాధ్యమైందన్నారు. జీఎస్డీపీ, ఓన్ ట్యాక్స్ రెవెన్యూ, తలసరి ఆదాయం, విద్యుత్ వినియోగం, వ్యవసాయ ఉత్పత్తుల్లో ఇలా చెప్పుకుంటూ పోతే తెలంగాణ లో ప్రతి రంగాన్ని కేసీఆర్ టాప్ లో నిలిపారని గర్వంగా చెబుతానన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అత్యంత సమర్ధవంతంగా నిర్వహించటం కారణంగానే ఫైనాన్షియల్ మేనేజ్ మెంట్ ఇండెక్స్ లో నంబర్ వన్ గా ఉన్నామని చెప్పారు. తప్పుడు ప్రచారాలు చేసినందుకు ఇప్పటికైనా ప్రజలకు కాంగ్రెస్ నాయకులు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ఎంతో కష్టపడి గాడిన పెట్టిన ఆర్థిక వ్యవస్థను చేతకాని విధానాలతో నాశనం చేయవద్దని సూచించారు.

# సినీ నిర్మాత శివరామకృష్ణ అరెస్టు

- తెలంగాణ ఆర్కైవ్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ 84 ఎకరాల్ని కబ్జా చేసిన బూరుగుపల్లి
- 22 ఏళ్లుగా సర్కారు న్యాయపోరాటం
- శివరామకృష్ణను దోషిగా తేల్చిన సుప్రీం
- ఆర్కియాలజీ డైరెక్టర్ ఫిర్యాదు.. అరెస్టు



**హైదరాబాద్-నవభూమి:** నకిలీ పత్రాలు సృష్టించి, రూ.వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన కేసులో ప్రముఖ సినీ నిర్మాత బూరుగుపల్లి శివరామకృష్ణను ఓయూ పోలీసులు అరెస్టు చేశారు. శివరామకృష్ణతోపాటు ఆయనకు సహకరించిన ఆర్కియాలజీ (ఆర్కైవ్స్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్) డిపార్టుమెంట్ సీనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్, బిల్డర్ లింగం గౌడ్‌ను కూడా అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తెలంగాణ రాష్ట్ర ఆర్కైవ్స్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన రాయదుర్గం పరిధిలోని సర్వే నంబర్ 46లో 83 ఎకరాల భూమిని సినీ నిర్మాత శివరామకృష్ణ కబ్జా చేశారని ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ జరీనా పర్వీన్ ఈ ఏడాది ఆగస్టులో సీసీఎసలో ఫిర్యాదు చేశారు. దీనిపై జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు.. భూ కబ్జా కేసు కావడంతో దానిని ఓయూ పీఎసకు బదిలీ చేశారు. దర్యాప్తు ప్రారంభించిన ఓయూ పోలీసులు నిందితులను ఈ నెల 17న అరెస్టు చేశారు. కాగా, ఆర్కియాలజీ డిపార్టుమెంట్‌లో బహమనీ, దక్కన్ రాజవంశాలతోపాటు.. కుతుబ్‌షాహీ, ఆదిలా షాహీ, షాజహాన్ చక్రవర్తి కాలం నుంచి మెఘలులు, అసఫ్ జాహీల వరకు దాదాపు 43 మిలియన్ల విలువైన రికార్డులను కలిగి ఉంది. రికార్డులను డిజిటలైజేషన్ చేస్తున్న క్రమంలో రాయదుర్గంలోని 83 ఎకరాలు, ఇబ్రహీంపట్నం పరి?ధిలోని యాచారంలో 10 ఎకరాల భూమికి సంబంధించిన పహాణీ, సేత్వార్‌లు కనిపించకుండా పోయాయి. ఈ భూములను సినీ నిర్మాత శివరామృష్ణ కబ్జా చేసినట్లు గుర్తించారు.

# ప్రజాభవన్‌లో ప్రజావాణి

**హైదరాబాద్, అక్టోబర్ 22, నవభూమి ప్రతినిధి.** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 518 దరఖాస్తులు అందాయి. మైనారిటీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 130, విద్యుత్ శాఖ కు సంబంధించి 82, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 72, పంచాయతీ రాజ్. గ్రామీణాభివృద్ధి శాఖ సంబంధించి 55, సాంఘిక సంక్షేమం శాఖకు సంబంధించి 29, ప్రవాసీ ప్రజావాణి ద్వారా 1, ఇతర శాఖలకు సంబంధించి 150 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు.

రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డా.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్‌కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు



# మలేషియాకు మంత్రి తుమ్మల



**హైదరాబాద్-నవభూమి:** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మలేషియా పర్యటనకు వెళ్లారు. ఆయిల్‌పామ్ సాగు విధానం, నూనె గింజల ఉత్పత్తి... తదితర అంశాలపై అధ్యయనం చేయటానికి మంగళవారం రాత్రి మలేషియా బయలు దేరివెళ్లారు. మూడు రోజుల పాటు అక్కడ పర్యటించనున్నారు. ఉద్యాన శాఖ ద్వారా రాష్ట్రంలో అమలు చేస్తున్న ఆయిల్‌పామ్ ప్రాజెక్టును మరింత విజయవంతం చేయటానికిగాను తీసుకోవాల్సిన చర్యలపై ఆయన అధ్యయనం చేయనున్నారు. వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, ఉద్యానశాఖ కమిషనర్ యాస్మిన్ భాషా, అధికారులు సరోజిని, ఓఎస్డీ శ్రీధర్‌లు మంత్రితో పాటు వెళ్లారు.

## ఎంపీ వద్దిరాజు ప్రకటన



**హైదరాబాద్‌, అక్టోబర్ 22, నవ భూమి ప్రతినిధి:** లిమాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే,తమ సమీప బంధువు గంగుల కమలాకర్ మాతృమూర్తి నర్సమ్మ మృతి పట్ల రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర సంతాపం వ్యక్తం చేశారుఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారులి శోకతప్తులైన గంగుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు ఎంపీ రవిచంద్ర తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## రిజర్వేషన్ కేటగిరీల నుంచి ఒత్తిళ్లు తీసేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పన్నాగం పన్నుతోంది - కేటీఆర్

### జీఓ 29ని రద్దు చేసే వరకు బీఆర్ఎస్ పోరాటం: కేటీఆర్



**హైదరాబాద్‌, అక్టోబర్ 22, నవ భూమి ప్రతినిధి:** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కేటి రామారావు (కెటిఆర్), ప్రభుత్వ ఉత్తర్వు (జిఓ) 29 రాజ్యాంగ విరుద్ధమని, దానిని రద్దు చేసేంత వరకు భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) దీనికి వ్యతిరేకంగా పోరాడుతూనే ఉంటుందని పేర్కొన్నారు. ఈ అంశంపై మీడియాతో మాట్లాడిన కేటీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు."విద్యార్థులు జీవో 29పై ఆందోళన వ్యక్తం చేస్తూ మమ్మల్ని సంప్రదించారు వారి అభ్యర్థన మేరకు, మేము సుప్రీంకోర్టులో ఈ ఉత్తర్వును సవాలు చేయడానికి సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్‌ను నిమగ్నం చేసాము. మేము శుక్రవారం విచారణను ఆశించినప్పటికీ, అది సోమవారానికి వాయిదా పడిందిమేము లేవనెత్తిన అంశాలకు సుప్రీం కోర్టు అభ్యంతరం చెప్పలేదు జీవో 29 పై తీర్పు వెలువడే వరకు ఎటువంటి ఫలితాలను ప్రకటించవద్దని ఆదేశించింది. త్వరితగతిన విచారణకు కూడా కోర్ట్ కోరింది" అని కేటీఆర్ అన్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు అనుగుణంగా గత బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం జీఓ 55ను జారీ చేసిందని ఆయన వివరించారు. "మేము ఓపెన్ కేటగిరీ కింద అందరికీ మెరిట్ ఆధారిత అవకాశాలను అందించాము, కానీ %+ూ% 29 రిజర్వ్‌డ్ కేటగిరీలు ఓపెన్-కేటగిరీ సీట్లలో చోటు దక్కించుకున్నట్లయితే వారి స్వంత వర్గాల నుండి వారిని తొలగించడం ద్వారా అవకాశాలను పరిమితం చేస్తుంది, ఇది అన్యాయంజిఓ 29కి జరిగిన అన్యాయంపై ఫిబ్రవరి నుంచి ఆందోళనలు చేస్తున్నాం" అని కేటీఆర్ పేర్కొన్నారు.విద్యార్థుల మధ్య విభేదాలు సృష్టించి రిజర్వేషన్ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ అంశాన్ని ఉపయోగించుకుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆరోపించారు. ఈ అన్యాయం.

## సీఎం సహాయ నిధికి రూ.18.69 కోట్ల చెక్కును డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లుకు అందజేత



**హైదరాబాద్‌, అక్టోబర్ 22, నవ భూమి ప్రతినిధి:** సీఎం సహాయ నిధికి 18.69 కోట్ల రూపాయల చెక్కును డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కు అందజేసిన విద్యుత్ ఉద్యోగులు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో విద్యుత్ శాఖ ఉద్యోగులు, పెన్షనర్లు 70,585 మంది తమ ఒకరోజు మూల వేతనము 18.69 కోట్లు చెక్కు రూపంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంధన శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తాన్య, ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ అలీ, జే ఎం డి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దాడులు,అక్రమ కేసులను అరికట్టాలి

**-జర్నలిస్టు యూసుఫ్‌పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి**

**-ఏ డీజీపీకి టీడబ్ల్యూజేఎఫ్ నేతల విజ్ఞప్తి**





**హైదరాబాద్‌, అక్టోబర్ 22, నవ భూమి ప్రతినిధి:**రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను, అక్రమ కేసుల బనాయింపును వెంటనే అరికట్టాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు రాష్ట్ర అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(ఏడీజీపీ) మహేష్ భగవత్ ను కోరారు. ఈ మేరకు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం,పిల్లి రాంచందర్,బండి విజయ్ కుమార్, రఘు, కార్యదర్శులు రాజశేఖర్, నవీన్,ఎస్ కే సలీమా, బిక్షపతి, నేషనల్ కౌన్సిల్ మెంబర్ రమాదేవి తదితరులు హైదరాబాదులో ఏడీజీపీని కలిసి వినతి పత్రం సమర్పించారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో తమ యూనియన్ నేషనల్ కౌన్సిల్ మెంబర్, జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యుడైన జర్నలిస్టు మహ్మద్ యూసుఫ్ పై చందుర్తి పోలీసులు అక్రమ కేసులు బనాయించి అరెస్ట్ చేశారని ఆరోపించారు. అతనికి సంబంధం లేని ఒక కేసులో ఆయనను ఇరికించారని ఆరోపించారు. దీనిపై విచారణ జరిపించి అక్రమ కేసు బనాయించిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని, జర్నలిస్టు యూసుఫ్ పై పెట్టిన కేసును ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందులలో మొన్న రాత్రి జర్నలిస్టు సుదర్శన్ పై దుండగులు దాడి చేసి విచక్షణా రహితంగా కొట్టారని, సుదర్శన్ పై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని కోరారు. రాష్ట్రంలో చాలా చోట్ల జర్నలిస్టులపై దాడులు పెరిగిపోతున్నాయని, మరోవైపు కొందరు పోలీసు అధికారులు కక్ష్యపూరితంగా అక్రమ కేసులు పెడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని, జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని వారు డీజీపీని కోరారు.

## దండుపాళ్యం గ్యాంగ్‌గా కేటీఆర్ సోషల్ మీడియా

### టిపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఫైర్

**ఖైరతాబాద్‌, అక్టోబరు 22 (నవభూమి ప్రతినిధి):** గాంధీభవన్ మీడియా సమావేశంలో తూర్పు జగ్గారెడ్డి మాట్లాడుతూ కేటీఆర్ సోషల్ మీడియా.దండుపాళ్యం గ్యాంగ్.అని ఫైర్ అయ్యారు సిఎం నీ విమర్శించటం ఎందుకు.ఆయన తిడితే.. కేసులు పెట్టడం ఎందుకుకేటీఆర్ నాలుకకు నరం లేదు.బుర్రకి తెలివి లేకా జీఓ ఇచ్చావా.కేటీఆర్ నువ్వో బేవకూఫ్నువ్వు సిఎం రేవంత్ నీ తిడతవా.సిఎం రేవంత్.. కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ లు రామగుండం లో రాడార్ కి శంకుస్థాపన చేశారు.కేంద్రం నిర్ణయానికి .. సిఎం రేవంత్ మద్దతు ఇచ్చారు బాధ ఏంటంటే కేసీఆర్ కొడుకు కేటీఆర్ చిన్న పిల్లాడిలా మాట్లాడుతున్నారురాజకీయ జ్ఞానం ఉందా లేదో అర్థం కావడం లేదుసిఎం ఏం మాట్లాడినా వక్రీకరించి మాట్లాడే పనిలో బావబామ్మర్ది ఉన్నారు.పదేళ్లు అధికారంలో ఉండి ఎది మాట్లాడాలి ఏదీ మాట్లాడొద్దు అనేది తెలుసుకోవడం లేదు.సిఎం తిడుతున్నాడు అంటేమీ కథలు అట్లున్నాయి కాబట్టి తిడుతున్నారు అని చెప్పారు.కేటీఆర్ బ్రాయిలర్ కోడి వ్యవహారం. మేము నాటు కోడి టైపునాజూకు గా పెరిగిన కేటీఆర్ కేటీఆర్ లెక్క అయ్య పేరు చెప్పుకొని సిఎం కాలేదు రేవంత్ కి ఫుట్ ఫాత్ నుండి తెలుసు. నేను కూడా ఫుట్ పాత్ నుండి వచ్చిన వాళ్ళమే. నీకు అవన్నీ తెలియకుండా పెంచాడు కేసీఆర్‌కేటీఆర్ ఎలా తిట్టాలో ట్రైనింగ్ తీసుకోరేవంత్ దగ్గరే.. ట్రైనింగ్ తీసుకోరేవంత్ కి చెప్తాఅర గంటగంట టైం ఇవ్వండి అని చెప్తాటీఆర్ సోషల్ మీడియా బ్యాచ్.. దండుపాళ్యం గ్యాంగ్ గా మారింది.కేటీఆర్ సిఎం నీ హలా గాడు అంటున్నాడునాకు బాధ అనిపించింది.మా సిఎం నీ హౌలా అంటే ఉరుకుంటామాకేటీఆర్ నువ్వో బేవకుఫ్రామగుండంకిభూమికేటాయించినప్పుడు 9 లక్షల చెట్లు ఉన్నాయని కేటీఆర్ కి ఎందుకు గుర్తు లేదు9 లక్షల చెట్లు పోతాయి అని తెలిసి ఎందుకు జీవో ఇచ్చినవుకేటీఆర్ జీ ఓ లో ఏముందో తెలుసా నీకుఎన్ని చెట్లు తీస్తే.అదే సంఖ్యలో చెట్లు పక్కన నాటాలని ఉంది రామగుండం కి భూమి కేటాయించినప్పుడు 9 లక్షల చెట్లు ఉన్నాయని కేటీఆర్ కి ఎందుకు గుర్తు లేదు

9 లక్షల చెట్లు పోతాయి అని తెలిసి ఎందుకు జీవో ఇచ్చినవుకేటీఆర్.జీఓ లో ఏముందో తెలుసా నీకుఎన్ని చెట్లు తీస్తే అదే సంఖ్యలో చెట్లు పక్కన నాటాలని ఉందిఇదెందుకు చెప్పడం లేదు..కాంగ్రెస్ మీద బురద జల్లడమే పనిగా పెట్టుకున్నాడుపదేళ్లు రాజభోగాలు అనుభవించిన ఆయన ఇప్పుడు అవన్నీ దూరం అవ్వడంతో పిచ్చి లేసి మాట్లాడుతున్నారుకేటీఆర్ నాలుకకు నరం లేదు.బుర్రకి తెలివి లేకా జీఓ ఇచ్చావా బుర్ర పని చేయక జీఓ ఇచ్చావా అని ఎద్దేవా చేశారు.మూసి అక్కడే పుట్టింది అంటున్నావు కదా మరి జీఓ ఇచ్చినప్పుడు గుర్తు లేదా మూసి గురించికేటీఆర్..వీటికి సమాధానం చెప్పాలి.కేటీఆర్ కి దమాక్ లేకనే ఖతం అయ్యాడు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ కుమారిగూడ ముత్యాలమ్మ అమ్మవారిని కాళ్లతో తన్ని అవమానించిన నిందితున్ని కఠినంగా శిక్షించాలి: హయత్ నగర్ మహిళలు



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి :** హయత్ నగర్ పోచమ్మ బస్తీ మహిళల ఆధ్వర్యంలో సికింద్రాబాద్ ముత్యాలమ్మ అమ్మవారిని కాళ్లతో తన్ని అవమానించిన నిందితున్ని వెంటనే కఠినంగా శిక్షించాలని నిరసన వ్యక్తం చేస్తూ నిర్వహించిన కార్యక్రమంలో హయత్ నగర్ మరియు మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్ రెడ్డి , కొప్పుల నర్సింహా రెడ్డి పాల్గొన్నారు...ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ హిందూ దేవి దేవతల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన నిందితున్ని వెంటనే కఠినంగా శిక్షించాలని, శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసిన హిందువుల పైన లాఠీ ఛార్జ్ దుర్మార్గమని,రాష్ట్ర ప్రభుత్వం హిందువుల పట్ల వ్యవహరిస్తున్న తీరును వారు కఠినంగా ఖండించారు, హిందూ పండుగలు వచ్చినప్పుడు మాత్రమే ప్రభుత్వానికి నిబంధనలు గుర్తుకొస్తున్నాయని మరీ రోజుకు 5 సార్లు పెద్ద పెద్ద మైకులు పెట్టి ఊరంతా వినిపించే విధంగా ముస్లింలు ప్రార్థన చేసినప్పుడు ఎలాంటి నిబంధనలు గుర్తుకు రావని, రాష్ట్ర ప్రభుత్వం హిందువుల పట్ల వ్యవహరిస్తున్న తీరును ప్రతి ఒక్కరూ ఖండిస్తూ పార్టీలకు అతీతంగా ముందుకు రావాలని, ముత్యాలమ్మ గుడి విషయంలో రాష్టం లో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రులు గాని,నాయకులు గాని, కాంగ్రెస్ మహిళా దేవాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ కనీసం స్పందించకపోవడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మల్కాజ్గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్ పోచమ్మ బస్తీ మహిళలు, సునీత , మహేశ్వరి స్వప్న గాయత్రి , శ్యామల , వేదశ్రీ , బస్తీవాసులు మురళి రాజేందర్ రాజేష్ వెంకటేష్ చందు , శ్రీకాంత్ అవినాష్ బీజేపీ డివిజన్ అధ్యక్షులు ఉగాది ఎల్లప్ప , నాయకులు గంగాని శ్రీను , చారి మహేష్ యాదగిరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు...

# సీఎం రిలీఫ్ ఫండ్‌తో ఎంతో మంది పేదలకు లబ్ది

### ఎల్బీనగర్ శాసనసభ్యులు: దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి :**బాధిత తండ్రి అరవింద్ కు 2,00,000 రూపాయల ఎల్.ఓ.సీ.అందజేస్తున్న ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి హస్తినపురం డివిజన్ పరిధిలోని నార్త్ హస్తినపురం నందు నివాసం ఉంటున్న నిర్విక(6 సంవత్సరాలు) గుండెకు సంబంధించిన పలు సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో వారి యొక్క ఆర్థికస్థితులు బాగలేక వారు వారి యొక్క కుటుంబసభ్యులు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి ని సంప్రదించారు.వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి అట్టి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది.దానికి గాను వారికి 2,00,000(రెండు లక్షల రూపాయలు) ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరు కావడం జరిగింది.ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం.సహాయనిధి దోహదపడుతుంది అని అన్నారు.ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీనివాస్ నాయక్,భీమ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### నలుగురు గురుకుల విద్యార్థులకు కరెంటు షాక్ తగలి గాయాల పాలైన ఘటన పట్ల మాజీ మంత్రి హరీష్ రావు మండిపాటు



**హైదరాబాద్, అక్టోబర్ 22, నవ భూమి ప్రతినిధి:**సిబ్బంది నిర్లక్ష్యం గురుకుల విద్యార్థులకు శాపమవుతున్నది.ప్రభుత్వ పట్టింపులేని తనం పిల్లల ప్రాణాల మీదకు తెస్తున్నది.మెదక్ జిల్లా హవేలి ఘనపూర్ గురుకులానికి చెందిన నలుగురు విద్యార్థినులు కరెంట్ షాక్ తగిలి గాయాల పాలవడం దురదృష్టకరం. తక్షణం స్పందించి విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని, ఇలాంటివి పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. కాంగ్రెస్ పాలనలో గురుకులాల్లో పాము కాట్లు, కుక్క కాట్లు, ఎలుక కాట్లు, ఫుడ్ పాయిజన్ కేసులు సర్వసాధారణం కాగా, ఇప్పుడు ఆ జాబితాలో కరెంట్ షాకులు చేరాయి.విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఈ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలని, గాడి తప్పిన గురుకులాలను బాగు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

# తెలంగాణ మాజీ మంత్రి నాయిని నర్సింహా రెడ్డి 4వ వర్ధంతి

### నివాళులు అర్పించిన నగేష్ ముదిరాజ్





**వనస్థలిపురం నవభూమి ప్రతినిధి :**మంగళవారం రోజు ముషీరాబాద్ నియోజకవర్గం లంబాడి తండా బాగ్ లింగంపల్లి లో తెలంగాణ ఉద్యమకారులు స్వర్గీయ తెలంగాణ మాజీ మంత్రి నాయిని నర్సింహా రెడ్డి 4 వ వర్ధంతి సందర్భంగా బాగ్ లింగంపల్లి చౌరస్తాలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగేష్ ముదిరాజ్

# మహాత్మా గాంధీ గ్లోబల్ పీస్ అవార్డు 2024 సావా రత్న పురస్కార్ 2024

## డాక్టర్ కోమటి రెడ్డి గోపాల్ రెడ్డికి ప్రదానం

**హైదరాబాద్, 22 అక్టోబర్ 2024:** తెలంగాణ సరస్వతి పరిషత్ ఆడిటోరియంలో జరిగిన మహాత్మా గాంధీ జయంతి మరియు అంతర్జాతీయ అహింసా దినోత్సవ ముగింపు వేడుకలో, లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్ దిల్సుఖ్‌నగర్ హైదరాబాదు గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్, తెలంగాణ గ్రీన్ అంబాసిడర్, %u=ాహీూ% రాష్ట్ర సలహాదారు, మరియు పర్యావరణ పరిరక్షణ మరియు అభివృద్ధి మండలి జాతీయ సలహాదారు గారైన విద్య రత్న డాక్టర్ లయన్ కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి గారికి మహాత్మా గాంధీ గ్లోబల్ పీస్ అవార్డు 2024 మరియు సావా రత్న పురస్కార్ 2024 ను ప్రదానం చేయడం జరిగింది.డాక్టర్ గోపాల్ రెడ్డి గారు, గత 30 ఏళ్లకు పైగా విద్యా రంగంలో మరియు పర్యావరణ పరిరక్షణలో సమాజానికి విశేష సేవలందించారు. ముఖ్యంగా అహింస, శాంతి మరియు విద్యా ప్రమాణాలను పెంపొందించడంలో, పేద ప్రజలకు విద్యా అవకాశాలు కల్పించడంలో ఆయన చేసిన కృషి గుర్తింపు పొందింది. ఈ విశేష కృషికి గాను ఆయనకు ఈ గ్లోబల్ పీస్ అవార్డు అందించడం ఒక గర్వకారణం.ఈ వేడుకలో ముఖ్య అతిథులుగా డాక్టర్ బండా ప్రకాశ్ (ఎక్స్ ఎంపీ మరియు తెలంగాణ చైర్మన్), ఎం.ఎల్.సి. బొగ్గరపు దయానంద్, న్యాయమూర్తి ఆర్. చంద్ర కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్ మరియు వివిధ రంగాలలో సేవలందించిన జాతీయ పురస్కార గ్రహీతలు పాల్గొన్నారు.డాక్టర్ గోపాల్ రెడ్డి గారి సేవలు, నిస్వార్థంగా సమాజానికి చేసిన కృషి, విద్యా రంగంలో ఆవిష్కరణలు, మరియు పర్యావరణ






# మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌ను సందర్శించిన అధికారులు







**హైదరాబాద్, అక్టోబర్ 22, నవభూమి ప్రతినిధి:**ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్, ఇండియన్ పోలీస్ సర్వీస్, ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ సాయుధ బలగాల అధికారులు మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌ను ఈరోజు సందర్శించి రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సంభాషించారు. రాష్ట్ర ప్రణాళికా మండలి వైస్ చైర్మన్ జి చిన్నారెడ్డి, ప్రజావాణి ప్రత్యేక అధికారిణి శ్రీమతి దివ్య ప్రజావాణి కార్యక్రమ లక్ష్యాలను సందర్శిస్తున్న అధికారులకు వివరించారు.

ఇంటరాక్షన్ సందర్భంగా రాష్ట్ర ప్రణాళికా మండలి వైస్ చైర్మన్ జి.చిన్నా రెడ్డి ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం ప్రజావాణిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించినట్లు అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖలోని దినసరి వేతన కార్మికులకు 10 నెలల పెండింగ్‌లో ఉన్న జీతాలు కూడా ఈ కార్యక్రమం ద్వారా చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న అనేక సమస్యలను పరిష్కరించినట్లు ఆయన హైలైట్ చేశారు. మెప్మా రిసోర్స్ పర్సన్‌లు, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ డిపార్ట్‌మెంట్ స్టాఫ్ కమర్షియల్ టాక్స్ డిపార్ట్‌మెంట్ ఔట్‌సోర్సింగ్ స్టాఫ్ మొదలైన వారి పెండింగ్ జీతాలు.

ప్రజావాణి కార్యక్రమాన్ని క్లుప్తంగా తెలియజేస్తూ శ్రీమతి దివ్య మాట్లాడుతూ ప్రతి మంగళ, శుక్రవారాల్లో ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్, ఇండియన్ పోలీస్ సర్వీస్, ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ సాయుధ బలగాల అధికారులు మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌ను ఈరోజు సందర్శించి రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సంభాషించారు. రాష్ట్ర ప్రణాళికా మండలి వైస్ చైర్మన్ జి చిన్నారెడ్డి, ప్రజావాణి ప్రత్యేక అధికారిణి శ్రీమతి దివ్య ప్రజావాణి కార్యక్రమ లక్ష్యాలను సందర్శిస్తున్న అధికారులకు వివరించారు.

ఇంటరాక్షన్ సందర్భంగా రాష్ట్ర ప్రణాళికా మండలి వైస్ చైర్మన్ జి.చిన్నా రెడ్డి ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం ప్రజావాణిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించినట్లు అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖలోని దినసరి వేతన కార్మికులకు 10 నెలల పెండింగ్‌లో ఉన్న జీతాలు కూడా ఈ కార్యక్రమం ద్వారా చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న అనేక సమస్యలను

# గ్లోబల్ అయోడిన్ లోప రుగ్మతల నివారణ దినోత్సవం

### మేడ్చల్ మల్కాజ్గిరి ఇంచార్జ్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ శోభా రాణి







**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా (సర్కార్ ప్రతినిధి) :**గ్లోబల్ అయోడిన్ లోప రుగ్మతల నివారణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ర్యాలీ సమావేశంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మల్కాజ్గిరిలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అయోడిన్ లోపం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు. డాక్టర్ శోభా రాణి మాట్లాడుతూ... అయోడిన్ లోపం వల్ల గోయిటర్, మానసిక అభివృద్ధి లోపం, గొయిటర్, హైపోథైరాయిడిజం, క్రెటినిజం, నవజాతి శిశువుల్లో పిల్లల్లో బుద్ధి లోపాలు, మానసిక అభివృద్ధి లోపం, జన్యుపరమైన లోపాలు, వృద్ధి మందగింపు, వంధ్యత్వం, మూత్రపిండాల సమస్యలు వంటి అనేక వ్యాధులు సంభవిస్తాయని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమం వారం పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలని, వచ్చే వారం రోజులలో జిల్లా వ్యాప్తంగా ర్యాలీలు, ప్రజా చైతన్య కార్యక్రమాలు, స్కూల్స్ ఆరోగ్య కేంద్రాలలో అవగాహన సదస్సులు నిర్వహించాలని ఆదేశించారు. అయోడిన్ లోప నివారణలో భాగంగా సరైన ఆహారం తీసుకోవడం, సాధారణమైన ఉప్పు కాకుండా అయోడిన్ కలిగిన ఉప్పును వినియోగించడం వంటి అలవాట్లను ప్రజలు పాటించాలనే అంశాన్ని ఆమె వివరించారు.

ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు డా విజయ నిర్మల, డా వినోద్, లింగాల అక్షయ్ కుమార్, తెరిస్సా, రిపోర్టింగ్ అధికారులు వేణు గోపాల్, రాము, బాలరాజు, జోసెఫ్ జానకమ్మ, వెంకటేశ్వర్లు , ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ యువ నాయకుడు జెకె సాయి గౌడ్ ఘనంగా జన్మదిన వేడుకలు

### మాజీ మంత్రి మల్లారెడ్డిని, స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసిన జెకే సాయి గౌడ్





**మల్కాజ్గిరి నవ భూమి నేరేడుమెట్అ క్టోబర్ 22 :** ప్రముఖ వ్యాపారవేత్త, నేరేడ్ మెట్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు జెకె సాయి గౌడ్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ సందర్బంగా జెకే సాయి గౌడ్ మాట్లాడుతూ మాజీ మంత్రి మల్లారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ని మర్యాద పూర్వకముగా కలసి ఆశీర్వాదం తీసుకున్నట్లు తెలిపారు. అదేవిదంగా పార్టీ అభివృద్ధికి,డివిజన్ సమస్యలు అధికారులకు, తమ దృష్టికి తీసుకు వచ్చి కృషిచెయాలనీ సూచించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యాక్రమములో బి ఆర్ ఎస్ నాయకులు ఎస్ శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలో తాగునీటి సమస్య పరిష్కరించడానికి కృషి

### కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్



**అల్వాల్ , నవ భూమి ప్రతినిధి , అక్టోబర్ 22 :** అల్వాల్ సర్కిల్ పరిధిలోని మచ్చ బొల్లారం 133 డివిజన్ సమస్యలు పరిష్కరించడానికి తమ వంతు కృషి చేస్తున్నామని కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ తెలిపారు . మంగళవారం డివిజన్ పరిధిలోని కృష్ణానగర్ , మచ్చ బొల్లారం గోపాల్ నగర్ బస్తి , ఏకలవ్య నగర్ లో 450 ఏం ఏం డయ తాగునీటి సరఫరాకు నూతన లైన్ వేయటానికి కాలనీలో పర్యటించి పనులను పరిశీలించారు . మూడు ప్రాంతాల్లో తాగునీటి సమస్య ఉన్నందున అంచలంచెలుగా నీటి సమస్య తగ్గించడానికి నూతన ప్రధాన లైన్లను వేస్తున్నామని చెప్పారు . కార్యక్రమంలో అధికారులు ఈ ఈ శ్రీకాంతి మేడం , డి ఈ ప్రశాంతి , ఏ ఈ రవళి వర్క్ ఇన్స్పెక్టర్లు తో పాటు శానిటేషన్ అధికారి ప్రభాకర్ గణేష్ మచ్చ బొల్లారం డివిజన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సురేందర్ రెడ్డి , శ్రీశైలం , వెంకటేష్ , కాలనీవాసులు సుందీప్ రెడ్డి , వెంకటేష్ గౌడ్ , నవీన్ , సుదర్శన్ , దేవా , శంకర్ , రాజేష్ లు పాల్గొన్నారు.



# విదేశీ నుంచి స్వదేశీ చేతుల్లోకి ధరణి

- ■ ధరణి నిర్వహణను ఎన్ఐసికి అప్పగిస్తూ ఉత్వర్వులు
- ■ త్వరలో ధరణి సమస్యలనుంచి పూర్తిగా మిముక్తి కల్పిస్తాం
- ■ రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్ అక్టోబర్ 22, నవ భూమి ప్రతినిధి:** ఇప్పటి వరకు విదేశీ సంస్థ టెర్రాసిస్ చేతిలో ఉన్న ధరణి నిర్వహణా బాధ్యతను స్వదేశీ సంస్థ ఎన్. ఐ. సికి అప్పగిస్తూ తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. డిసెంబర్ 1 వతేదీ నుంచి తెలంగాణలో భూ రికార్డుల నిర్వహణా బాధ్యతను జాతీయ సమాచార సంస్థ (ఎన్ఐసి ) నిర్వహిస్తుందని ఈ మేరకు ఉత్వర్వులు జారీ చేయడం జరిగిందని మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి గారు వెల్లడించారు. త్వరలో ధరణి సమస్యల నుంచి ప్రజలకు పూర్తి విముక్తి కల్పిస్తామని వెల్లడించారు. ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం లోని పెద్దలు ఎలాంటి ముందు చూపు లేకుండా హడావుడిగా తొందరపాటు నిర్ణయాలతో తీసుకువచ్చిన ధరణి పోర్టల్ వల్ల తెలంగాణ రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొందని మంత్రి పొంగులేటి ఆరోపించారు. అప్పట్లో బిఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు తెలంగాణకు చెందిన 1.56 కోట్ల ఎకరాల భూమిని టెర్రాసిస్ అనే విదేశీ కంపెనీకి తాకట్టు పెట్టారని . ఒరిస్సా రాష్ట్రంలో ఈ సంస్థ పనిచేసి విఫలమైంది. ఇటువంటి సంస్థకు కేవలం తమ స్వార్ధ ప్రయోజనాల కోసం బిఆర్ఎస్ పెద్దలు కట్టబెట్టినట్లు మంత్రి పొంగులేటి దుయ్యబట్టారు. లక్షలాది రైతుల లకు చెందిన కోట్లాది ఎకరాల వ్యవసాయ భూములను లక్షలాది ఎకరాల ప్రభుత్వ భూములను గత బారాస ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రెవిన్యూ శాఖ మంత్రి అయినా కేసీఆర్ ఐటీ శాఖ మంత్రిగా పనిచేసిన కేటీఆర్ ఏకపక్షంగా యదేచ్ఛగా విదేశీ కంపెనీలకు అప్పగించగా ఐదేళ్లపాటు ధరణి పోర్టల్ రైతులను నానా ఇబ్బందులు పెట్టింది ఎన్నికల హామీల్లో ఇచ్చిన మాట ప్రకారం ధరణి పోర్టల్ విదేశీ కంపెనీల చేతుల్లో నుంచి ప్రభుత్వం చేతిలోకి తీసుకుంటుందని కాంగ్రెస్ చెప్పిన ప్రకారం కేంద్ర ప్రభుత్వ సంస్థ ఎన్ఐసికి ఇవ్వడం అయినది తద్వారా 71, 00,000 ఖాతాల రైతుల భూములకు పూర్తి రక్షణ లభించినట్లయింది.

ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని తాము ఎన్నికల ప్రణాళికలో ధరణి పోర్టల్ ప్రక్షాళన చేపడతామని ప్రకటించి ప్రజల అభిమానాన్ని చూరగొన్నామని తెలిపారు. ఇచ్చిన మాట మేరకు విదేశీ కంపెనీ చేతుల్లో ఉన్న తెలంగాణ భూములను కాపాడుకోవడానికి , ఆ కంపెనీ రద్దుకు నిర్ణయించామని మంత్రి తెలిపారు. ధరణి నిర్వహణా బాధ్యతను మార్చడం వలన రాష్ట్రంలోని లక్షలాది కుటుంబాలు సమస్యలు ,ఇబ్బందుల నుంచి బయటపడతాయని , అందరి భూ సమస్యలకు చక్కని పరిష్కారాలు త్వరలో లభిస్తాయని మంత్రి పొంగులేటి వివరించారు. 2020 అక్టోబర్ లో తీసుకువచ్చిన ధరణి పోర్టల్ దారితప్పి లోపభూయిష్టంగా మారి ప్రజానీకానికి శాపంగా మారిందన్నారు. ధరణి పేరుతో జరిగినా దగా వల్ల తెలంగాణా సమాజం తీవ్రంగా నష్టపోయిందని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలను సమాధి చేసిందని మంత్రి ఆరోపించారు. ఆ నాటి ప్రభుత్వ పెద్దల దాష్టీకానికి ప్రజలు అనుభవించిన బాధలు అన్నీ ఇన్నీకావని, కాంగ్రెస్ ప్రభుత్వం వీటికి చరమగీతం పాడుతుందని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

### గట్టుపల్లి వీరాంజనేయ స్వామివారి

# అభిషేక కార్యక్రమంలో పాల్గొన్న అందెల

### హిందువులకు న్యాయం జరిగే వరకూ పోరాటం ఆగదు - శ్రీరాములు అందెల







**మహేశ్వరం-నవభూమి:** మహేశ్వరం మండల్ గట్టుపల్లి లోని ప్రసిద్ధిగాంచిన వీరాంజనేయ స్వామి ఆలయంలో రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ తో కలిసి స్వామివారికి అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ ఎంతో మహిమ గలిగిన ఆలయ ప్రాంగణంలో ఒక అన్యమతస్తుడు మేకను బలిచ్చి ఆలయ ప్రాంగణాన్ని అపవిత్రం చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు ఆలయ ప్రక్షాళనలో భాగంగా మంగళవారం రోజు అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించామని తెలియజేశారు అదేవిధంగా హిందువులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని తెలిపారు నియోజకవర్గంలో హిందువులకు ఇంత అన్యాయం జరుగుతున్న కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ పార్టీల నాయకులు ఇప్పటివరకు స్పందించకపోవడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని, హిందువులంతా వారిని గమనిస్తున్నారని సమయం వచ్చినప్పుడు వారికి తగిన బుద్ధి చెప్తారని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పాపయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, పార్లమెంట్ కో కన్వీనర్ అనంతయ్య గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్, జిల్లా బీజేవైఎం అధ్యక్షులు యదీష్, మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్, మండల అధ్యక్షులు మాధవచారి, బిజెపి నాయకులు శ్రీనివాస్ యాదవ్, యువ మోర్చా అధ్యక్షులు వనంపల్లి శ్రవణ్, రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి, విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్, వివిధ క్షేత్ర నాయకులు, హిందూ బంధువులు, గ్రామస్తులు పాల్గొన్నారు



## రష్యా చేరుకున్న ప్రధాని



**హైదరాబాద్, అక్టోబర్ 22, నవ భూమి ప్రతినిధి:** భారత ప్రధాని నరేంద్ర మోదీ ఖాజాన్ చేరుకున్నారు. రెండు రోజుల పాటు రష్యాలోని ఖాజాన్‌లో జరిగే బ్రిక్స్ సమావేశాల్లో పాల్గొనేందుకు ప్రధాని మోదీ ఇవాళ ఉదయం వెళ్లారు. సభ్య దేశాల మధ్య నెలకొన్న పలు వివాదాలు, సమస్యల పరిష్కారాలు తదితర అంశాలపై ఈ సదస్సులో ఆయా దేశాలు చర్చించనున్నాయి.

## హరీష్ రావుపై మెట్టు సాయికుమార్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



**ఖైరతాబాద్, అక్టోబరు 22 (నవభూమి ప్రతినిధి):** హరీష్ రావుపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన ఫిష్రిష్ ఛైర్మన్ మెట్టు సాయి కుమార్ సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి హరీష్ రావుపై బేగంబజార్ పోలీస్ స్టేషన్లో తెలంగాణ ఫిషరీస్ ఛైర్మన్ మెట్టు సాయికుమార్ ఫిర్యాదు చేశారు. శాసనసభ సీనియర్ నేత అని చెప్పుకునే హరీష్ రావు, సీఎం రేవంత్ రెడ్డిపై చిల్లర మాటలు మాట్లాడడం సిగ్గుచేటన్నారు. వెంటనే హరీష్ రావుపై చర్యలు తీసుకోవాలని బేగంబజార్ ఎస్సై విజయ్ కుమార్ను కోరారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### బహుజన కార్మిక సమైక్య నాయకులు సుద్దాల సురేష్

### రాణిగంజ్ ఆర్టీసీ డిపోలో 175వ వారం జ్ఞన మాల





**కంటోన్మెంట్, నవ భూమి ప్రతినిధి , అక్టోబర్ 22 :** భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జ్ఞానమాల నిర్వహకులు సుద్దాల సురేష్ కోరారు . ప్రతి మంగళవారం రాణిగంజ్ డిపోలో గల నవభారత నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత దేశ కార్మికుల తలరాతను మార్చిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ఎస్సీ,ఎస్టీ, వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం రోజున జ్ఞాన పూలమాల యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు సుద్దాల సురేష్ తెలిపారు .బహుజన కార్మికులు ఏకమై కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరుగుతుంది175 వారం పూలమాలము ఈ వారము జ్ఞాన పూలమాల వేసిన జీవన్ శ్రామిక్ జ్ఞానమాల వెయ్యటం జరిగినది అని చెప్పారు వారం వారం ప్రతి ఒక్కరికి అవకాశం ఇవ్వడం జరుగుతుంది ప్రతి ఒక్కరు జ్ఞాన పూలమాల వేయవచ్చునని వివరించారు. సికింద్రాబాద్ ఆర్టీసీ రాణిగంజ్ డిపో ఒకటి మరియు రెండు డిపోలో పనిచేస్తున్న బహుజన కార్మికులు డ్రైవర్లు కండక్టర్లు ప్రతి మంగళవారం జ్ఞానమాల కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేస్తున్నారని సుద్దాల సురేష్ చెప్పారు

## ఓల్డ్ అల్వాల్ అయ్యర్ బస్తిలో మొక్కలు నాటిన శాంతి శ్రీనివాస్ రెడ్డి





**అల్వాల్ , నవ భూమి ప్రతినిధి, అక్టోబర్ 22:** అల్వాల్ డివిజన్ లోని అయ్యర్ బస్తీలో స్వచ్ఛ సర్వేక్షన్ హలో భాగంగా స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి ఏ ఎమ్ హెచ్ ఓ రజినీతో కలిసి మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ ప్రభాకర్ కాలనీవాసులు పీకే నరసింహ నరేందర్ స్వామి శ్రీధర్ నరసింహులు సారథి చంద్రశేఖర్ అరుణ శ్రీలక్ష్మి సురేఖ విశాలి ప్రశాంతి అరుణ స్థానిక నాయకులు మల్లేష్ గౌడ్ శరణ్ గిరి యాదగిరి గౌడ్ సాజిత్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కృష్ణ గౌడ్ జన్మదిన వేడుకలు





**అల్వాల్, నవ భూమి ప్రతినిధి , అక్టోబర్ 22 :** సుభాష్ నగర్ చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కృష్ణ గౌడ్ జన్మదిన వేడుకలకు హాజరైన మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు హాజరై శాలువులతో సత్కరించి కేక్ కటింగ్ లో పాల్గొన్నారు. ఆయనతోపాటు మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి అల్వాల్ సర్కిల్ నాయకుడు నిమ్మ అశోక్ రెడ్డి శేఖర్ సంతోష్ రెడ్డి సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## గండిమైసమ్మ మండలంలోని సర్వే నంబరు 453, 454లలో గల ప్రభుత్వ స్థలాన్ని పరిశిలించిన : జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి













**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా (నవభూమి బ్యూరో) :** మేడ్చల్ జిల్లా దుండిగల్ లోని గండిమైసమ్మ మండలంలోని సర్వే నంబరు 453, 454 లలో గల ప్రభుత్వ స్థలాన్ని మంగళవారం మేడ్చెల్ మాల్కాజిగిరి జిల్లా నుండి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి తనిఖీ చేసారు. అనంతరం గండిమైసమ్మ మండలంలోని ఎం ఎల్ ఆర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాలేజీలో గ్రూప్ – 1 పరీక్ష ఏర్పాట్లను అదనపు కలెక్టరు పరిశీలించారు.

## అస్క్ ఎడ్యూకేషన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అన్నదానం

### కార్యక్రమంలో పాల్గొన్న ప్రొఫెసర్ వసుమతి, సొసైటీ సభ్యులు




**కూకట్ పల్లి, అక్టోబర్ 22, (నవభూమి ప్రతినిధి) :** అస్క్ ఎడ్యూకేషన్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు, జేఎన్టీయూ హెచ్ ప్రొపెసర్ వసుమతి, శివకుమార్ ల చిన్న కుమారుడు రోషన్ బాబు జన్మదినం సందర్భంగా మంగళవారం కూకట్ పల్లి శివానంద రిహబిలిటీషేన్ సెంటర్ లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పుట్టినరోజు సందర్బంగా రిహబిలిటీషేన్ సెంటర్ లో అన్నదానం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు ఎరవెల్లి జగన్, లకావత్ భానుప్రకాష్ నాయక్, హేమంత్ రీఛార్డ్, రూప్ సింగ్, దేవి తదితరులు పాల్గొన్నారు.

## మహారాష్ట్ర ఎన్నికలకు సిద్ధమా బీఎల్ఏలో జరిగిన సమావేశంలో డా.కోట నీలిమ



**ఖైరతాబాద్, అక్టోబరు 22 (నవభూమి ప్రతినిధి):** మహారాష్ట్ర ఎన్నికలకు సిద్ధమాదర్యాపూర్ పట్టణంలో పంచాయతీ బీ ఎల్ ఎ లతో జరిగిన సమావేశంలో పాల్గొని ఎన్నికల కార్యాచరణ ప్రణాళిక గురించి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది కోట నీలిమా

# శామీర్‌పేట వరకు మెట్రో రైల్ ఏర్పాటుకు కృషి: మంత్రి శ్రీధర్ బాబు



**కంటోన్మెంట్ , నవ భూమి ప్రతినిధి , అక్టోబర్ 22 :** మెట్రో రైల్ ఫేస్ -2 లో బాగంగా పారడైస్ నుంచి కొంపల్లి- మేడ్చల్ , జూబ్లీ బస్టాండ్ - అల్వాల్ మీదుగా శామీర్ పేట వైపు మెట్రో రైలు సౌకర్యాలన్ని కల్పించాలని కోరుతూ మేడ్చల్ మెట్రో సాధన సమితి ప్రతినిధులు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుతో కలిసి మంగళవారం రాష్ట్ర ఐటీ, ఇండస్ట్రీస్ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.

నిత్యం రద్దీగా ఉండే మేడ్చల్ జిల్లా ప్రాంత వాసులు ట్రాఫిక్ సమస్యతో సతమతమౌతున్నారనీ , జూబ్లీ బస్టాండ్ నుంచి అల్వాల్ మీదుగా శామీర్ పేట వరకు, పారడైజ్ నుంచి కొంపల్లి మీదుగా మేడ్చల్ వైపు మెట్రో రైలు సౌకర్యాన్ని కల్పించేందుకు తగిన చర్యలు చేపట్టాలని కోరారు.

ఇప్పటికే ప్రణాళికలో ఉన్న జూబ్లీ బస్టాండ్ - షామీర్పేట్ సింగల్ డెక్ ఫ్లై ఓవర్ ని డబల్ డెక్ ఫ్లైఓవర్ గా మార్చాలని , అందులో మెట్రోని చేర్చాలని డిమాండ్ చేశారు.

అలాగే డైరీ ఫార్మ్ నుండి మేడ్చల్ వరకు మెట్రో రూట్ ని కూడా మెట్రో పేస్-2 లో చేర్చాలని డిమాండ్ చేశారు. తమకు మెట్రో రైలు సౌకర్యం కల్పించాలని పలు మార్లు విజ్ఞప్తులు చేసినప్పటికీ ఫలితం లేదన్నారు. గత తొమ్మిది నెలలుగా, బోయిన్ పల్లి, కొంపల్లి, సుచిత్ర, మేడ్చల్లో పలుమార్లు ధర్నాలు, నిరసనలు, ఆందోళనలు చేపట్టామనీ.. స్థానికులు మెట్రో సౌకర్యం లేకపోవడంపై నిరాశ వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

హైదరాబాద్ నగరం మొత్తం మెట్రో విస్తరించింది కానీ ఉత్తరాన (%చీశీతీ్ర ష్ట్రఎఎ%) ఉన్న ఏ ప్రాంతానికీ మెట్రో విస్తరణ జరగలేదు, ఇది చాలా అన్యాయమని, మాకు సమ న్యాయం జరగాలని, మిగతా ప్రాంతాలలో లాగా నార్త్ హైదరాబాదులోని ప్రజలు కూడా ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కోరుకుంటున్నారని డిమాండ్ చేశారు. మేడ్చల్, కొంపల్లి, సుచిత్ర, అల్వాల్, శామీర్పేట్ లాంటి అధిక జనాభా ఉన్న ఉత్తర హైదరాబాద్ వాసులకు మెట్రో రైలు వసతి లేకపోవటం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందన్నారు

నార్త్ హైదరాబాదులోని ప్రాంతాల నుండి ముఖ్యంగా కార్ఖానా, అల్వాల్, సుచిత్ర, కొంపల్లి, కండ్లకోయ మరియు మేడ్చల్ ప్రాంతాల నుండి ప్రతిరోజు 50 వేల మంది సాఫ్ట్వేర్ ఇంజనీర్లు హైటెక్ సిటీ మరియు గచ్చిబౌలి ప్రాంతాలకు ప్రయాణం చేస్తుంటారని , ఎంతో తీవ్రమైన కాలుష్యంతో ఆరోగ్యం పాడు చేసుకుంటున్నారని, అలాగే ప్రయాణంలో ఎంతో సమయాన్ని వృధా చేసుకుంటున్నారని వివరించారు. ఆఫీసులకి వెళ్లడానికి ఖచ్చితమైన సమయపాలన చేయడం కూడా కష్టంగా ఉందని చెప్పారు.

నార్త్ హైదరాబాద్ మెట్రో , ఇక్కడి ప్రజలకే కాకుండా మొత్తం నార్త్ తెలంగాణ జిల్లాలైన రంగారెడ్డి,మెదక్, కరీంనగర్, మెదక్, నిజామాబాద్ ఆదిలాబాద్ ప్రాంతవాసులకి ఒక ముఖ ద్వారం లాగా ఉపయోగపడుతుందని చెప్పారు.

మేడ్చల్ మెట్రో సాధన సమితి సభ్యులుగా మేడ్చల్, శామీర్పేటలను మెట్రో ఫేజ్-2 ప్రాజెక్టులో చేర్చాలని ఉద్యమిస్తున్నా ఈ సమస్య అపరిష్కృతంగానే ఉందన్నారు. నిత్యం పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యతో ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు నానా ఇక్కట్లు పడుతున్నామనీ వెంటనే జూబ్లీ బస్ స్టాండు నుంచి శామీర్పేట్ కు మెట్రో లైన్ వేసి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలన్నారు.

పారడైజ్ నుంచి కొంపల్లి, కండ్లకోయ మీదుగా మేడ్చల్ కు మెట్రో లైన్ వేసి ఇక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని కోరారు. నిత్యం వేలాది వాహనాలతో ఇక్కడి రహదారులు గజిబిజీగా ట్రాఫిక్ వలయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే మెట్రో రైలు సౌకర్యాలన్ని కల్పించాలని కోరారు. ఇక్కడి సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి , సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి రాబోయే ఫేజ్ 2 మెట్రో విస్తరణ ప్రణాళికలో తగిన ప్రాధాన్యత కల్పించాలని కోరారు.

సీఎం దృష్టికి తీసుకెళ్తా : మంత్రి హామీ

ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ పెరుగుతున్న జనసాంద్రతకు మెట్రో రైల్ ప్రయాణం ఒకటే సరియైన పరిష్కారం అని, తాను కూడా కరీంనగర్ వాస్తవ్యున్ని కాబట్టి నార్త్ హైదరాబాద్కు మెట్రో అనుసంధానం ప్రాముఖ్యత తెలుసన్నారు. ఈ విషయాన్ని తప్పకుండా సీఎం దృష్టికి తీసుకెళ్తానని, రాష్ట్ర పీఏసీ చైర్మన్, గౌరవ ఎమ్మెల్యే శ్రీ అరికెపూడి గాంధీ గారు మరియు గౌరవ మాజీ ఎమ్మెల్యే శ్రీ మైనంపల్లి హనుమంతరావు గారి సమక్షంలో మాట ఇచ్చారు.

అలాగే 27 అక్టోబర్ రోజున, సీఎంతో జరిగే పిఏసి సమావేశంలో ఈ విషయాన్ని ఎజెండాలో చేర్చాలని అరికెపూడి గాంధీ గారికి సూచించారు. మంత్రిని కలిసిన వారిలో మేడ్చల్ మెట్రో సాధన సమితి ప్రతినిధులు, వి.మహేందర్ రెడ్డి, సంపత్ రెడ్డి, జార్జ్ , మోహన్ రెడ్డి, చిరంజీవి , రాఘవేందర్, నార్త్ అల్వాల్ అసోసియేషన్ సభ్యులు భూపాల్ రెడ్డి, నర్సింగ్ రావు, గిరిధర్ రావు, దేవేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రాజిరెడ్డి, కృష్ణారెడ్డి, ఫాతిమారెడ్డి తో పాటు పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

# 160 మంది అధికారుల సస్పెన్షన్

**హైదరాబాద్-నవభూమి:** రాష్ట్రవ్యాప్తంగా 160 మంది వ్యవసాయ విస్తరణాధికారులు(ఏఈవోల)పై ప్రభుత్వం కొరడా ఝుళిపించింది. వారిపై సస్పెన్షన్ వేటు వేస్తూ రాష్ట్ర వ్యవసాయశాఖ డైరెక్టర్ బి. గోపి ఉత్తర్వులు జారీచేశారు. ఈనెల 21 తేదీన ఏఈవోలకు వ్యక్తిగతంగా జారీచేసిన సస్పెన్షన్ ఉత్తర్వులు చేరాయి. జిల్లా వ్యవసాయశాఖ అధికారులతోపాటు కలెక్టర్లకు కూడా ఉత్తర్వులు పంపించారు. రైతుబీమా పోర్టల్‌లో మరణాల నమోదులో ఆలస్యానికిగాను ఈ చర్యలు తీసుకుంటున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. రైతు బీమా మార్గదర్శకాల ప్రకారం.. రైతులు ఏ కారణంతో చనిపోయినా, వెంటనే వారి వివరాలు సేకరించి, పోర్టల్‌లో నమోదుచేసి నష్టపరిహారం కోసం ఎల్‌ఐసీకి పంపించాల్సి ఉండగా, ఏఈవోలు విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సస్పెన్షన్‌కు గురైన ఏఈవోలు అనుమతి లేనిదే తాము పనిచేసే ప్రధాన కార్యాలయాన్ని విడిచి వెళ్లకూడదని, స్థానికంగా ఉండాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొనటం గమనార్హం.కాగా.. ఈ చర్యను నిరసిస్తూ రాష్ట్రం నలుమూలాల నుంచీ పలువురు ఏఈవోలు హైదరాబాద్‌లోని వ్యవసాయ కమిషనరేట్‌కు చేరుకుని ధర్నా చేపట్టారు. ఉన్నతాధికారులు కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయశాఖ ఉన్నతాధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సస్పెన్షన్ ఉత్తర్వులు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వివిధ జిల్లాల్లోని వ్యవసాయ శాఖ కార్యాలయాలు, రైతు వేదికల వద్ద కూడా ఏఈవోలు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తంచేశారు. ఎలాంటి సంజాయిషీ తీసుకోకుండానే 160 మందిపై ఏకపక్షంగా వేటు వేయడమేంటని ఏఈవోల సంఘం అడ్‌హక్ కమిటీ ఛైర్మన్ బి. రాజ్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. డిజిటల్ క్రాప్ సర్వే విషయంలో ఉన్నతాధికారులతో విభేదించినందుకే, ఏఈవోలను సస్పెండ్ చేసి కక్షసాధిస్తున్నారని ఆరోపించారు. ఏఈవోలపై సస్పెన్షన్‌ను వెనక్కి తీసుకోకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని రాజ్‌కుమార్ హెచ్చరించారు.

**పంటల నమోదు ఏఈవోల ప్రాథమిక బాధ్యత**

పంటల నమోదు కార్యక్రమం వ్యవసాయ విస్తరణాధికారుల ప్రాథమిక బాధ్యత అని.. కానీ, కొంతమంది ఏఈవోలు పంట పొలాలను సందర్శించకుండానే నమోదు చేసే ఉద్దేశంతో డిజిటల్ క్రాప్ సర్వేను అడ్డుకుంటున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ బి.గోపి అన్నారు. మెరుగైన పద్ధతిలో సర్వే నిర్వహించడానికిగాను ఏఈవోలకు ఒక నెల క్రితమే సర్క్యులర్ పంపినట్లు తెలిపారు. ప్రతి గుంటలో సాగైన పంటల వివరాలు ఖచ్చితంగా తెలుసుకోవటం, పంటలకు కావాల్సిన ఉత్పాదకా లను ఖచ్చితంగా అంచనా వేయటం, కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, కొనుగోలు నిర్ణయాలు తీసుకోవటం, పంట బీమా అమలు వంటివాటికి, స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణాలు పొందటానికి, రైతుబీమా రైతుభరోసా పొందడానికి.. పంటల నమోదు కార్యక్రమం ఉపయోగపడుతుందని గోపి స్పష్టంచేశారు.

## ఎల్లమ్మ తల్లి, పెద్దమ్మ తల్లి దేవాలయాలను దర్శించుకున్న డా. సత్యం శ్రీరంగం



**కూకట్‌పల్లి, అక్టోబర్ 22, (నవభూమి ప్రతినిధి) :** కూకట్ పల్లి నియోజకవర్గం కైత్లాపూర్ లోని ఎల్లమ్మ తల్లి, పెద్దమ్మ తల్లి దేవాలయాలను మంగళవారం టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ప్రభాకర్ లు దర్శించుకున్నారు. అనంతరం అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రెగ్యులర్ వీసీల్లో బంజారా సామాజిక వర్గ ప్రొఫెసర్లకు స్థానం ఇవ్వకపోవడం దురదృష్టకరం

### జెఎన్టీయుహెచ్ బంజారా విద్యార్థి సంఘం అధ్యక్షులు ధరావత్ వినోద్ నాయక్



**కూకట్‌పల్లి, అక్టోబర్ 22, (నవభూమి ప్రతినిధి) :** రెగ్యులర్ వీసీల్లో బంజారా సామాజిక వర్గానికి చెందిన ప్రొఫెసర్లకు స్థానం ఇవ్వకపోవడం దురదృష్టకరమని జెఎన్టీయుహెచ్ బంజారా విద్యార్థి సంఘం అధ్యక్షులు ధరావత్ వినోద్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన యూనివర్సిటీల రెగ్యులర్ వీసీల నియామకంలో లంబాడీ ప్రొఫెసర్లకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడం కోసం లంబాడీలు ప్రముఖ పాత్ర పోషించారని గుర్తు చేశారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి జె.ఎన్.టి.యు హెచ్ వీసీగా బంజారా సామాజిక వర్గానికి చెందిన వాళ్లని విసిగా నియమించాలని కోరారు. ఇప్పటి వరకు ఒక్క బంజారా బిడ్డ విసిగా నియమింప బడలేదని..జేఎన్టీయూహెచ్ చరిత్రలో రెగ్యులర్ వీసీల ప్రకటనలో కచ్చితంగా ఈసారి లంబాడీ ప్రొఫెసర్లకు న్యాయం చేసే విధంగా ప్రకటన చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లకు విన్నవించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో మంది పేదలకు లబ్ది: ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

### బాధిత తండ్రి అరవింద్‌కి 2,00,000 రూపాయల ఎల్ఓసీ ఆందజేస్తున్న ఎల్బినగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి



**వనస్థలిపురం నవభూమి ప్రతినిధి:**హస్తినపురం డివిజన్ పరిధిలోని నార్త్ హస్తినపురం నందు నివాసం ఉంటున్న నిర్విక(6 సంవత్సరాలు) గుండెకు సంబంధించిన పలు సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో వారి యొక్క ఆర్థికస్థితులు బాగలేక వారు వారి యొక్క కుటుంబసభ్యులు ఎల్బినగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డిని సంప్రదించారు వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి అట్టి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది దానికి గాను వారికి 2,00,000(రెండు లక్షల రూపాయలు) ఎల్ఓసీ చెక్కు మంజూరు కావడం జరిగింది ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు సీఎం సహాయనిధి దోహదపడుతుందని అన్నారు ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిదని అన్నారు పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీఎం సహాయనిది అండగా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీనివాస్ నాయక్,భీమ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న టీయూడబ్ల్యూజే

- శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశంలో జర్నలిస్టు నాయకులు
- టీయూడబ్ల్యూజేలో చేరిన టీఎస్ యూడబ్ల్యూజే-ఐజేయూ నాయకులు
- అనారోగ్యంతో బాధపడుతున్న జర్నలిస్టుకు రూ.50 వేల చెక్కు అందజేత













**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, అక్టోబర్ 22:** తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న యూనియన్ టీయూడబ్ల్యూజే అని యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకులు స్పష్టం చేశారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు, మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ ఆధ్వర్యంలో గతంలో ప్రభుత్వం నుంచి భారీ ఎత్తున నిధులను తీసుకువచ్చి జర్నలిస్టుల సంక్షేమం కోసం వెచ్చించిన ఘనత టీయూడబ్ల్యూజేదేనని అన్నారు. శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం నియోజకవర్గ పరిధిలోని చందానగర్ లో నిర్వహించారు. చందానగర్ లోని పీజెఆర్ స్టేడియంలో నిర్వహించిన ఈ సమావేశానికి టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పైళ్ల విట్టల్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్, ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్ లు హాజరయ్యారు. శేరిలింగంపల్లి మండల పరిధిలోని దాదాపు 120 మంది జర్నలిస్టులు పాల్గొన్న ఈ సమావేశంలో యూనియన్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్టులను ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో భాగస్వాములను చేసి రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన ఘనత టీయూడబ్ల్యూజేదేనని అన్నారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం మీడియా అకాడమీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన టీయూడబ్ల్యూజే అధ్యక్షుడు అల్లం నారాయణ సారథ్యంలో జర్నలిస్టుల సంక్షేమానికి ఎనలేని కృషి చేసిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న అక్రిడేషన్ కార్డుల కంటే ప్రత్యేక రాష్ట్రంలో రెండింతల కార్డులను జారీ చేయించిన ఘనత టీయూడబ్ల్యూజేదని అన్నారు. జర్నలిస్టుల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా హెల్త్ కార్డులను సాధించిన విషయాన్ని గుర్తు చేశారు. టీయూడబ్ల్యూజేను విమర్శించే ఇతర యూనియన్లు ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయి నిధులను రాబట్టాలని సవాల్ విసిరారు. శేరిలింగంపల్లి మండల పరిధిలో దశాబ్దాలుగా జర్నలిస్టులు ఎదురుచూస్తున్న సొంతింటి కలను సాకారం చేసేందుకు ముందుకు వచ్చిన టియుడబ్ల్యూజే శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు చందానగర్ లోని సర్వేనెంబర్ 174లో ఒక ఎకరం స్థలాన్ని మంజూరు చేయించుకున్న విషయాన్ని గుర్తు చేశారు. దీంతోపాటు ఈ భూమి పక్కనే ఉన్న సర్వే నెంబర్ 152లోని మరో 1 ఎకరం స్థలాన్ని జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం కేటాయించాలని టియుడబ్ల్యూజే తీవ్ర ప్రయత్నాలు చేస్తుందన్నారు. ఇందులో భాగంగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీకి గత ఫిబ్రవరిలో వినతి పత్రం సమర్పించి సదరు స్థలం కోసం క్రమం తప్పకుండా ఎమ్మెల్యే, అధికారులు, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళుతున్నామని తెలిపారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ, ప్రభుత్వ పెద్దలు, అధికారుల సహకారంతో త్వరలోనే జర్నలిస్టుల సొంతింటి కలను పూర్తిస్థాయిలో సహకారం చేసుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ రిపోర్టర్ పంద్రప్రగడ లక్ష్మణరావుకు శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ తరపున రూ.50 వేల చెక్కును టీయుడబ్ల్యూజే నాయకులు అందజేశారు.

**టీయూడబ్ల్యూజేలో చేరిన జర్నలిస్టు నాయకులు:**
శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం సందర్భంగా టీఎస్ యూడబ్ల్యూజే-ఐజేయూ నుండి పలువురు జర్నలిస్ట్ నాయకులు టీయూడబ్ల్యూజేలో చేరారు. రాష్ట్ర, జిల్లా నాయకుల సమక్షంలో టీఎస్ యూడబ్ల్యూజే ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు కె.శ్రీనివాస్ గౌడ్, మాజీ ప్రధాన కార్యదర్శి అశోక్ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు సత్యనారాయణ, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు మల్లేష్ తదితరులు టీయూడబ్ల్యూజేలో చేరారు. ఈ సందర్భంగా కొత్తగా యూనియన్ లో చేరిన వారిని శాలువాతో సత్కరించి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మెట్టు జగన్ రెడ్డి, టెంజు సలహాదారుడు గంగిరెడ్డి రవీందర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ మాజీ ప్రధాన కార్యదర్శి పుట్ట వినయ్ కుమార్ గౌడ్, కోశాధికారి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు గొడుగు శ్రీనివాస్, సురేష్, ఖదీర్, రాజు, టెంజు అధ్యక్షుడు పి.సాగర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కె.కిశోర్ కుమార్, ప్రధాన సలహాదారులు ఎంఎం బేగ్, మారుతి కుమార్, సహాయ కార్యదర్శులు ఎల్లేష్, రాజేష్ గౌడ్, మల్లేష్ గౌడ్, అనిల్ కుమార్, రాజేష్ లతో పాటు జర్నలిస్టులు శశిధర్ శాస్త్రి, సుధాకర్, సతీష్ కుమార్, కృష్ణ సాగర్, రాజు సాగర్, కృష్ణ, ప్రభాకర్ రెడ్డి, హేమంత్ రెడ్డి, రామస్వామి, సత్యం, ఆనంద్ గౌడ్, షర్ఫుద్దీన్, సురేష్, మహేష్, శివ కుమార్, ప్రశాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహేష్ కుమార్, కృష్ణ, శైలజ, మల్లేష్, మూర్తి, దేవేందర్, కృష్ణమాచారి, రామకృష్ణ గౌడ్, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ కార్యవర్గం, టీయూడబ్ల్యూజే సభ్యులు పాల్గొన్నారు.

# భారతదేశంలో పీడిత ప్రజల పెన్నిధి ఎస్ఆర్ శంకర్

## ఆల్వాల్ అంబేద్కర్ నగర్ లో గద్దర్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో 90వ జయంతి వేడుకలు




**కంటోన్మెంట్ , నవ భూమి ప్రతినిధి , అక్టోబర్ 22 :** అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటి,గద్దర్ అభిమానుల సంఘం,గద్దర్ దళం,తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘంలు ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించారు. యస్.ఆర్.శంకరన్ తమిళనాడు లోని తంజావురు జిల్లా, సిరిగాలత్తూరు గ్రామా%శీ%లో 1943 అక్టోబర్ 22న జన్మి%శీ%చారు. శంకరన్ తండ్రి ఉద్యోగ రీత్యా వివిధ రాష్ట్రాలకు బదిలీఅయి వెళ్తుండట%శీ%తో ఆయన చదువు వివి ధ ప్రాంతాలలో కొనసాగింది.మద్రాస్ లయోలా కళాశాలలో బి.కా%శీ%.(అన ర్స్) చదివాడు. మధురై కళాశాలలో కొంతకాలం కామర్స్ లెక్చరర్ గాపని చేశారు.ఎస్.ఆర్.శంకరన్ గారు1957 బ్యాచ్ కు చెందిన ఐఏయస్ అధికారి నెల్లూరు జిల్లా కలెక్టరుగా, సాంఘిక సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శిగా, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖకార్యదర్శి గా పలుహోదాలలో పనిచేసిన ఆయ న1992 లో పదవీ విరమణ చేశారు. పెళ్లి చేసుకుంటే పేదలకోసం పూర్తిగా పని చేయాలన్న ఆలోచనకు ఆటంక%శీ% కలుగుతుందాని బ్రహ్మచారి గానే ఉండి పోయారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ%శీ%లో కార్యదర్శిగా,ముఖ్య కార్య దర్శిగా,పనిచేశారు.త్రిపుర ప్రభుత్వ ప్రధానకార్యదర్శిగా మూడేళ్ళపాటు పని చేశారు.ఆయన సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వ%శీ% పద్మభూషణ్ ను ప్రతి పాదించిన,శంకరన్ తిరస్కరించా రు.1987లో నక్సల్స్ ఖైదీలను విడుదల చేయాలని కోరుతూ మావోయిస్టు పార్టీ ( అప్పట్లో పీపుల్స్ వార్ ) శంకరన్ ని తూర్పు గోదావరి జిల్లాలో కిడ్నాప్ చేసింది.పేదలు,దళితుల తరపున గట్టి గా వాదనను వినిపించేవాడు. బొగ్గు, గనులను,జాతీయ%శీ% చేయాడ%శీ%లోను, వెట్టి చాకిరీని నిర్మూలించా%శీ%డలోను, ఆయన కీలక పాత్ర పోషించారు. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల అభివృద్దే ధ్యేయంగా పనిచేశారు. గ్రామీ ణాభివృద్ధిశాఖ కార్యదర్శిగా ఆహార హక్కు చట్టాన్ని అమల్లోకి తేచ్చారు. రా ష్ట్రంలో పోలీస్ ఎన్ కౌ%శీ%టర్లు,నక్సల్స్ ప్రతిహింసల కారణంగా నెలకొన్న పరిస్థితులల్లో కలత చెందిన ఆయన శాంతి యుత వాతావరణం ఏర్పాడేందుకు కృషి చేశారు. 2004 లో కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలో వచ్చిన తర్వాత జరిగిన శాంతి చర్చల్లో ప్రాధాన భూమిక పోషించారు. దేశవ్యాప్తంగా ఐ.టి.డి.ఏ. ల ఏర్పాటులో ప్రముఖ పాత్ర పోషించా రు.ఆయన రాష్ట్ర ప్రభుత్వంలో పనిచేసిన కాలంలోనే ఎస్సి,ఎస్టీ,అత్యాచారనిరో ధక చట్టం,మార్గదర్శకాలు, నిబంధనాలు రూపొందిచ్చాడు.ఎస్సి,ఎస్టీ, కార్పొరేష న్లకు ఊపిరి పోశారు. ఎస్సి,ఎస్టీ,జనాభా ప్రతి పదికన దామాషా పద్ధతిలో రాష్ట్ర బడ్జెట్లో నిధులుకేటాయించేందుకు ఎస్సి ఉపప్రణాళిక ( ఏ.సి.ఎస్. పి.) గిరిజన ఉపప్రణాళికలకు (టి.ఎస్.పి) రూపా కల్పన చేశారు. తేది 07-10-2010న పంజాగుట్ట హైద్రబాద్ లో కన్నుముశా రు. ఈ కాలంలో ఇలాంటి అధికార్లు పుట్టరు,పుట్టబోరు,భూమి, అకాశం, నీళ్లు, నిప్పు,సూర్య, చంద్రులున్నత కాలం శంకరన్ సార్ తాడిత, పిడిత, పేద,దళిత, బడుగు బలహీన వర్గాల గుండెల్లో చిరంజీవిగా ఉంటారు.కార్యక్రమంలో ఆర్.చంద్రశేఖర్,సి.యల్.యాదగిరి,జి.రాజయ్య,ఎన్.అశోక్ రెడ్డి,యస్ శివశం ఖర్,బాలమల్లేష్,బాలరాజ్, కే.పి.చందర్, దాస్,తదితరులు పాల్గొన్నారు.

# తొలి మాండలిక నాటక రచయిత, కీర్తిశేషులు లక్ష్మీనరసింహారావు శత జయంతి వేడుకలు



**హైదరాబాద్, అక్టోబర్ 22, నవ భూమి ప్రతినిధి:** తొలి మాండలిక నాటక రచయిత, కీర్తిశేషులు లక్ష్మీనరసింహారావు శత జయంతి వేడుకలు మంగళవారం రాత్రి శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలో నందమూరి తారకరామా రావు ఆడిటోరియం లో ప్రారంభమయ్యాయి రెండు రోజులపాటు ఈ ఉత్సవాలు జరుగుతాయి ఎమ్మెల్సీ సురభి వాణిదేవి ప్రారంభించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన చిత్రపటానికి వారు నివాళులు అర్పించి ప్రసంగించారు. కోదాటి లక్ష్మీనరసింహారావు గొప్ప నాటక రచయిత అని కీర్తించారు ఆయన లేని లోటు తీరనిదని, ఎన్నో నాటకాలను రచించారని కొనియాడారు. తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్సవాలకు సాహిత్య అకాడమీ చైర్మన్, దర్శకులు ఉమ్మడి గోపాలకృష్ణ తదితరులు హాజరయ్యారు సభానంతరం మేక రామకృష్ణ దర్శకత్వంలో కీర్తిశేషులు లక్ష్మి నరసింహారావు రచించిన ఉంగరాల వేళ్ళు నాటికను ప్రదర్శించారు ఈ నాటిక ఆద్యంతం ఆహుతుసు అలరింప చేసింది. ఈ కార్యక్రమాన్ని నిర్వాహకులు, తెలంగాణ నాటక సమాజాల సమైక్య ప్రధాన కార్యదర్శి ఎస్ శ్యాం ప్రసాద్ సమన్వయకర్తగా వ్యవ హరించారు

## ఎట్టకేలకు అక్రమ కట్టడాలపై కొరడా ఝులిపించిన టౌన్ ప్లానింగ్ అధికారులు

**మల్కాజిగిరి సర్కిల్‌లో లెక్కకు లేనన్ని జరుగుతున్న అక్రమ నిర్మాణాలు...**

**మల్కాజిగిరిలో తీసుకున్న అనుమతులు వేరు, జరుగుతున్న నిర్మాణాలు వేరు...**





**మల్కాజిగిరి నవభూమి అక్టోబర్ 22:**మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని లెక్కకు లేనన్ని జరుగుతున్న అక్రమ కట్టడాలపై దినపత్రికల్లోవరుసగా అక్రమ కట్టడాల పై వస్తున్న కథనాలకు ఎట్టకేలకు ఏసిపి బాల శ్రీనివాస్, టౌన్ ప్లానింగ్ అధికారిని సంగీత ఆధ్వర్యంలో మంగళవారం మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని యాప్రాల్, ఆనంద్ బాగ్ లోని అక్రమంగా నిర్మించిన షెడ్డు, నిర్మాణంలో ఉన్న సెల్లార్ పై కొరడా ఝులిపించారు. మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు అంతేలేకుండా పోతోంది. అక్రమార్కులకు అడ్డుకట్ట వేసేవారే లేకుండా పోయారు. ఏ డివిజన్ లో చూసిన తూతూ మంత్రంగా అనుమతులు ఒకదానికి తీసుకుంటూ నిర్మాణాలు మరో విధంగా చేపడుతున్నారు. అధికారులు ప్రజాప్రతినిధుల అండతోనే లెక్కకు లేనన్ని అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని ప్రజల్లో చర్చ నడుస్తుంది. మల్కాజిగిరి టౌన్ ప్లానింగ్ అధికారులు కార్యాలయాలకే పరిమితం కావడంతో అక్రమ కట్టడాలు ఏదేచగా కొనసాగుతూనే ఉన్నాయి. మల్కాజిగిరి లో జరుగుతున్న అక్రమ కట్టడాల కోసం తెలియాలంటే సింపుల్ గా రోజు మల్కాజిగిరి లో వచ్చే దినపత్రికల్లో వార్తలు చూస్తే ఏ స్థాయిలో అక్రమ కట్టడాలు జరుగుతున్నాయో ఇట్టే చెప్పేయొచ్చు. అయినా టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం అమాసకో పున్నానికో నామ్ కే వాస్త ఏదో ఒక అక్రమ కట్టడాన్ని కూల్చి చేతులు దులిపేసుకుంటున్నారు. అక్రమంగా జరుగుతున్న కట్టడాల వల్ల ప్రభుత్వా ఆదాయానికి గండిపడడమే కాక, ప్రజల్లో ప్రభుత్వం పట్ల నమ్మకం సన్నగిల్లుతుంది.ఇప్పటికైనా మున్సిపల్ ఉన్నతాధికారులు, టౌన్‌ప్లానింగ్ అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై నిరంతరంగా కొరడా ఝుళిపించాలని స్థానికులు కోరుతున్నారు.

## అనారోగ్యానికి గురైన జర్నలిస్ట్‌కు ఆర్థిక సహాయం

**శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రూ.50 వేల చెక్కు అందజేత**





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, అక్టోబర్ 22:** అనారోగ్యంతో బాధపడుతున్న జర్నలిస్టుకు శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. చందానగర్ పీజేఆర్ స్టేడియంలో మంగళవారం నిర్వహించిన శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశంలోతెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర కార్యదర్శి పైళ్ల విఠల్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్, ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు యు.రమేష్ సాగర్, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు, సీనియర్ జర్నలిస్టులు కలిసి అనారోగ్యానికి గురైన సీనియర్ రిపోర్టర్ పంద్రప్రగడ లక్ష్మణరావుకు 50 వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ లక్ష్మణ్ రావు మాట్లాడుతూ శేరిలింగంపల్లి ప్రాంతంలో ఆపదలో ఉన్న జర్నలిస్టులను ఆదుకుని ఆర్థిక సహాయం అందించేది టీయుడబ్ల్యూజే యూనియన్ మాత్రమే అని అన్నారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్, టీయూడబ్ల్యూజే నాయకులకు లక్ష్మణ్ రావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## నెంబర్ సేల్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులుగా పొందండి సు దర్శన్ రెడ్డిని అభినందించిన భూపతి రెడ్డి



అక్టోబర్ 22:(, నవభూమి ప్రతినిధి) లేబర్ సెల్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులుగా నియమితులైన కందడి సుదర్శన్ రెడ్డి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ కార్యాలయంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి %జుశ్రీవష్తీఱఓఝుశ్రీ% ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.
ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్ ,కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మేడ్చల్ జిల్లా ఐఎన్ టియుసి అధ్యక్షులు ఎన్నికైనా కందాడి సుదర్శన్ రెడ్డికి అభినందనలు



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 22:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ మేడ్చల్ మల్కాజ్గిరి %×చీఖజ% లేబర్ సెల్ అధ్యక్షులుగా నియమితులైన సుదర్శన్ రెడ్డికి ఈరోజు శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి . ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ్ రెడ్డి, శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులను ప్రారంభించిన : కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 22:(నవభూమి ప్రతినిధి)**నియోజకవర్గం 131 డివిజన్ కుత్బుల్లాపూర్ లోని చెరుకుపల్లి కాలనీలో సీసీ రోడ్ పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో బస్తి వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి. ఇంచార్జి మంత్రివర్యులు శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి ఫండ్స్ మంజూరు చేయించిన నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం చెరుకుపల్లి కాలనీ అసోసియేషన్ సభ్యులు నియోజకవర్గ ఇంచార్జి హన్మంత్ రెడ్డి కిప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి లీగల్ సెల్ కన్వీనర్ మహమ్మద్ జాకీర్, చెరుకుపల్లి కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ మీసాల రాములు, జనరల్ సెక్రెటరీ సూర్య బాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మల్లేష్, రాందాస్, సంగమ్మ, రాజు, అక్బర్ హుస్సేన్, ఈశ్వర్, సుబ్బారావు, శ్రీనివాస్ గుప్తా, వీరేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# సదర్ సమ్మేళనానికి అందరికీ ఆహ్వానం:

## టిపిసిసి ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్






**ఖైరతాబాద్ , 22 అక్టోబర్. (నవభూమి ప్రతినిధి ):** అక్టోబర్ 27 న నగరంలోని ఎన్టీఆర్ స్టేడియంలో సదర్ సమ్మేళనం నిర్వహించనున్నట్లు టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్ మంగళవారం ఎమ్మెల్యే క్వార్టర్స్ లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కులమతాలుసు రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా దేశవ్యాప్తంగా ఉన్న రాజకీయ నాయకులను ఆహ్వానించి నిర్వహిస్తున్నట్లుగా ఆయన తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పీకర్ గడ్డం ప్రసాద్ బాబు, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క తదితర పార్టీ నాయకులు కార్యక్రమానికి విచ్చేయుచున్నారని అంజన్ కుమార్ యాదవ్ తెలిపారు. అదేవిధంగా జాతీయస్థాయిలో యూపీ నుండి మాజీ సీఎం అఖిలేష్ యాదవ్, బీహార్ మాజీ డిప్యూటీ సీఎం తేజస్విని యాదవ్ తదితర జాతి నాయకులు ఈ సమయానికి హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. విజయ సందర్భంలో ఆయన మూసి ప్రక్షాళన కోసం పనిచేస్తున్న సీఎం రేవంత్ రెడ్డిని అభినందించారు. తాను తన తోటి వయసు వారు మూసి నదిలో స్నానాలు చేసి పశువులను వేపి వాటికి ఆ నీరు తాగించినట్లు అంత శుభ్రమైన నీటిని నేడు కలుషితం చేసి ఎందుకు పనికి రాకుండా చేయగా, దాటి ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని, తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి హాయంలో మూసీ ప్రక్షాళనకు పూనుకోవడమనేది ఆహ్వానించదగ్గ పరిణామం అని ఆంజన్ కుమార్ యాదవ్ తెలియజేసారు. పసుపు పోషణ ప్రధాన కులవృత్తిగా కలిగిన యాదవులు తొలినాళ్ల నుండి నగరంలో మూసి నది ఒడ్డున నివసిస్తూ పోషణ ద్వారా జీవనోపాధిని పొందారని, ఇప్పుడు మూసి ప్రక్షాళన ద్వారా యాదవులకు పసుపు పొడిచిన సులభతరం కానున్నదని సంతోషం వ్యక్తం చేశారు. సదరు సమ్మేళనం అంటే ఎవరి మతాన్ని వారు గౌరవిస్తూ వారి వారి ఆచారాలను కొనసాగించడం అని పేర్కొన్నారు. ముస్లిం సిఖ్ ఈసాయి అందరూ ఈ ఉత్సవంలో పాల్గొని సర్వమత సమ్మేళనంగా భారతీయుల ఐక్యతకు చిహ్నంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు.

# తెలంగాణ గంగా జమున సంస్కృతికి విఘాతం కలిగించే చర్యలను ఏమాత్రం సహించం



**హైదరాబాద్‌, అక్టోబర్ 22, నవ భూమి ప్రతినిధి:**తెలంగాణ గంగా జమునా సంస్కృతికి విఘాతం కలిగించే చర్యలను ఏమాత్రం సహించబోమని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ గారు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు, సంస్థలు, వ్యక్తులు ఎవరూ దేవాలయాలపై రాజకీయాలు చేయవద్దని మంత్రి సురేఖ విజ్ఞప్తి చేశారు. దైవాన్ని మతాల ప్రాతిపదన విభజించవద్దని హితవు పలికారు. చారిత్రాత్మకమైన ఈ హైదరాబాద్ నగరం మత సామరస్యతకు, సర్వమతాల సంరక్షణకు ఆలవాలంగా ఉండి, గంగా జమునా తెహజీబ్ ను కాపాడు కుంటూ వస్తుందని మంత్రి సురేఖ అన్నారు. సికింద్రాబాద్ లోని దేవాలయంలో 'ముత్యాలమ్మ విగ్రహ ధ్వంసం' ఘటనను రాష్ట్ర ప్రభుత్వం చాలా సీరియస్ గా తీసుకున్నదని అన్నారు. ఈ ఘటన జరిగిన వెంటనే నిందితున్ని అరెస్టు చేశామని గుర్తు చేశారు. నిందితునికి చట్టపరంగా కఠిన శిక్ష పడేలా చూస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ సర్కారు చేతల ప్రభుత్వమని, మాటల ప్రభుత్వం కాదని మంత్రి స్పష్టం చేశారు. ఈ ఘటనలో కొంతమంది అల్లరి మూకలు చేరి, మతసామరస్యతకు భంగం కలిగేలా చేస్తున్నారన్నారు. ప్రతిపక్షాలు ఈ అంశాన్ని రాజకీయం చేయడం సరికాదన్నారు. ఘటన జరిగిన వెంటనే ప్రభుత్వం ఎక్కడా నిర్లక్ష్యం వహించకుండా చర్యలు చేపట్టిందని అన్నారు. సంఘటన జరిగిన వెంటనే అక్కడికి దేవాదాయ శాఖ అధికారులను పంపించి సమగ్ర వివరాలు సేకరించినట్టు మంత్రి తెలిపారు. ఈ రోజు నిర్మాణ పనులు కూడా ప్రారంభమయ్యాయని అన్నారు. మిగతా పార్టీల మాదిరి తాము గుడుల పై, ప్రజల నమ్మకాల పై రాజకీయాలు చేయదలుచుకోలేదని మంత్రి స్పష్టం చేశారు రేపు దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు సికంద్రాబాద్ లోని ముత్యాలమ్మ దేవాలయాన్ని సందర్శించాలని ఆదేశించినట్టు మంత్రి సురేఖ వెల్లడించారు. ఇటువంటి ఘటనల పట్ల దేవాదాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సంయమనం పాటించాలనీ, హైదరాబాద్ నగర మత సామరస్యాన్ని కాపాడాలనీ మంత్రి సురేఖ ప్రజలకు పిలుపునిచ్చారు.

## నిందితుడి అరెస్టు: రిమాండ్

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 22:(నవభూమి ప్రతినిధి):**ఈ కేసు పోక్సో చట్టం కింద కేసు నమోదైంది. బాధితురాలి బాలిక చిన్నారి ప్రస్తుతం ఆసుపత్రి లో చికిత్స పొందుతుంది.. వారి ఫోటోలు పెట్టి పోస్టులు చేయడం నేరం డిలీట్ చేయడం జరిగింది..బ్రదర్ కేసు పోక్సో చట్టం కింద కేసు నమోదైంది. బాధితురాలి బాలిక చిన్నారి. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది.నిందితున్ని 2 రోజుల క్రితం అరెస్టు చేసి, రిమాండ్ పంపించిన పోలీసులు.

## రావి నారాయణరెడ్డి నగర్‌లో మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తా:రావుల శేషగిరి

### మంచినీటి సమస్యపై పాదయాత్ర

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 22:(నవభూమి ప్రతినిధి):**గాజులరామరం రావి నారాయణరెడ్డి నగర్ ఈస్ట్ లో ఈరోజు వాటర్ సమస్యపై అధికారులతో కలిసి పాదయాత్ర చేస్తున్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి వాటర్ వర్క్స్ అధికారి రోహిణి తదితరులు పాల్గొన్నారు.



# డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ నిర్మించాలి

■ మంత్రి శ్రీధర్ బాబుకు పీఏసీ చైర్మన్ గాంధీ వినతిపత్రం





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, అక్టోబర్ 22:** మియాపూర్ నుండి ఇస్నాపూర్ వరకు మెట్రో నిర్మాణంలో భాగంగా నాగపూర్ నమూనా ప్రకారం డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కోరారు. మంగళవారం అసెంబ్లీ ఆవరణలో ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుతో కలిసి పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ మియాపూర్ నుండి ఇస్నాపూర్ వరకు నాగపూర్ నమూనా ప్రకారం మెట్రో రైల్, రోడ్డు మార్గం ఒకే పిల్లర్ పై వచ్చే విధంగా నూతనంగా ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాల కోసం, ట్రాఫిక్ రహిత సమాజం కోసం, ప్రజా సౌకర్యార్థం మియాపూర్ చౌరస్తా నుండి ఇస్నాపూర్ వరకు నాగపూర్ నమూనా ప్రకారం మెట్రో రైల్, రోడ్డు మార్గం, ఫ్లైఓవర్ ను ఒకే పిల్లర్ మీదుగా వచ్చే విధంగా నూతనంగా నిర్మాణం చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గతంలో శాసన సభ సమావేశాలలో మాట్లాడినట్టు చెప్పారు. ఈ విషయంపై మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.


## చందానగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి

# ఏకోనత్రింశ బ్రహ్మోత్సవాలు

■ 24న శ్రీ స్వామివారి కళ్యాణోత్సవం

■ స్వరూపానందేంద్ర స్వామి అనుగ్రహ భాషణం





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, అక్టోబర్ 22:** చందానగర్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ సముదాయంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఏకోనత్రింశ (29వ) బ్రహ్మోత్సవములు ఈనెల 23వ తేదీ నుండి 28వ తేదీ వరకు జరగనున్నాయి. భక్తుల సౌకర్యార్థం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలకు సకల ఏర్పాట్లు చేశారు. 29వ బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆరు రోజులు పాటు పూజోత్సవంలో దీక్ష వహించిన ఋత్వికులకు గ్రేటర్ వెస్ట్ సిటీ బిల్డర్స్ అసోసియేషన్ చైర్మన్ మిరియాల చిన రాఘవరావు-సుగుణ దంపతులు, మిరియాల ప్రీతమ్-యామినీ దివ్య దంపతులు దీక్షా వస్త్రములు, పట్టు వస్త్రములు సమర్పించనున్నారు.

23వ తేదీ బుధవారం ఉదయం 10:30 గంటలకు విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనం దీక్షాధారణ, 24వ తేదీ ఉదయం 7:30 గంటలకు నిత్యోపాసనం, 8 నుండి 10 గంటల వరకు స్వామివారికి ఉత్సవాస్తస్నపనం, ఉదయం 10:30 గంటలకు జగత్ కళ్యాణ నిమిత్తం శ్రీ వెంకటేశ్వర స్వామివారి కళ్యాణోత్సవం జరిపిస్తారు. విశాఖ శ్రీ శారద పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి, ఉత్తర పీఠాధిపతి స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామివార్లకు పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతారు. అనంతరం భక్తులకు అనుగ్రహ భాషణం కొనసాగుతుంది. 25వ తేదీ ఉదయం 7:30 గంటలకు అష్టోత్తర శతకలశాభిషేకం, 26వ తేదీ ఉదయం 7:30 గంటలకు నిత్యోపాసనం, 27వ తేదీ ఉదయం 7:30 గంటలకు నిత్యోపాసనం, మహాశాంతి హోమం, పూర్ణాహుతి, చక్రస్నానం, సాయంత్రం 6 గంటలకు రథోత్సవం (నగరోత్సవం) నిర్వహిస్తారు. 28వ తేదీ ఉదయం 7:30 గంటలకు ఉత్సవాస్తస్నపనము, విశేష పూజ నిర్వహిస్తారు. ఈ బ్రహ్మోత్సవాలకు భక్తులు భారీ సంఖ్యలో హాజరై స్వామివారి అనుగ్రహం పొందాలని దేవాలయ కమిటీ అధ్యక్షుడు కట్ల రఘుపతి రెడ్డి, ఉపాధ్యక్షులు టి.సుబ్బారాయుడు, పి.అశోక్ గౌడ్, ప్రధాన కార్యదర్శి తూడి సుభాష్, వ్యవస్థాపక కోశాధికారి ఎన్.అశోక్ కుమార్, ఉప కార్యదర్శి కైల దేవేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు కె.వెంకట శేషయ్య, ఎస్.నాగేశ్వరరావు, ఎ.బ్రహ్మయ్య గుప్త, సిహెచ్ వివిఎస్ రాంగోపాల్, బి.శ్రీకాంత్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను స్వామివారి సమక్షంలో గ్రేటర్ వెస్ట్ సిటీ బిల్డర్స్ అసోసియేషన్ చైర్మన్ మిరియాల రాఘవరావు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కోశాధికారి అశోక్ కుమార్, త్రినాథ్, ప్రధాన అర్చకులు సుదర్శన సాయి, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణను ప్రపంచస్థాయి పర్యాటక స్థావరంగా అభివృద్ధి

**హైదరాబాద్, అక్టోబర్ 22, నవ భూమి ప్రతినిధి.** తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ నాగార్జున సాగర్‌లో నిర్మించిన బుద్ధవనం, బౌద్ధ వారసత్వ థీమ్ పార్క్ పై ఈ మంగళవారం నాడు లిపాట్నాలో జరుగుతున్న ట్రావెల్ అండ్ టూరిజం ఫెయిర్ టి టి ఎఫ్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని బుద్ధవనానికి ప్రాధాన్యతనిస్తూ రామప్ప దేవాలయం, గోల్కొండ కోట్ల ఛాయాచిత్రాలతో ఏర్పాటు చేసిన స్టాల్‌ను ప్రారంభించిన లికేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌లితెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పటేల్ రమేష్ రెడ్డి

ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ....ఏ తెలంగాణలో అద్భుత పర్యాటక స్థావరాలు ఉన్నాయని, తెలంగాణను ప్రపంచస్థాయి పర్యాటక స్థావరంగా అభివృద్ధి చేయడానికి తగు సహకారాన్ని అందిస్తామని తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు.

కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ని తెలంగాణలోని బుద్ధవనాన్ని, ప్రముఖ పర్యాటక స్థావరాలను సందర్శించాలని ఆహ్వానించగా ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు.తెలంగాణ పర్యాటక ప్రాజెక్టుపై చర్చించేందుకు శ్రీ పటేల్ రమేష్ రెడ్డి ని ఢిల్లీకి ఆహ్వానించిన కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ .ఈ కార్యక్రమంలో పాల్గొన్న లిబీహార్ మంత్రివర్యులు శ్రీ నితీష్ కుమార్‌లి లికేంద్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌లి , బీహార్ పర్యాటక పరిశ్రమల మంత్ శ్రీ నితీష్ మిశ్రా , ఉత్తరాఖండ్ పర్యాటక శాఖ మంత్రి శ్రీ సత్పాల్ మహరాజ్ , బీహార్ పర్యాటక శాఖ కార్యదర్శి శ్రీ లోకేష్ కుమార్ సింగ్ , బుద్ధవనం బౌద్ధ కన్సల్టెంట్ డా? ఈమని శివనాగి రెడ్డి వివిధ హోదాల్లో ఉన్న పర్యాటక శాఖ, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు...!!



## సర్వే నెంబర్ 453,454లో పర్యవేక్షించిన జిల్లా అదనపు కలెక్టర్ విజయెూందర్ రెడ్డి




**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 22:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ పరిధిలోని సర్వే నెంబర్. 453, 454, సందర్శించిన అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఈ సర్వే నెంబర్ లో దాదాపు వంద కోట్ల భూమి కబ్జా కు గురైనా విషయం తెలిసిందే. మంగళవారం వేలు విడిన వార్తకు స్పందించి జిల్లా అధికారులు పర్యవేక్షించారు. సర్వే చేసి,కబ్జా దారులు పై చర్యలు తీసుకోంటామ్ తెలిపారు.

## రాజీవ్ గాంధీ ఫంక్షన్ హాల్ స్థలాన్ని కబ్జా చేసిన వారిపై చర్యకు డిమాండ్

### కలెక్టర్ , కుత్బుల్లాపూర్ ఎమ్మార్వోకు ఫిర్యాదు







**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 22:(నవభూమి ప్రతినిధి):** జిల్లా కలెక్టర్ ఎమ్మార్వో కుత్బుల్లాపూర్ జిహెచ్ఎంసి గాజులరామారం కమిషనర్ కు అప్ టు డేట్ 26 4వ నెల 2024 ప్రజావాణి డిస్టిక్ కలెక్టర్ ఫిర్యాదు ఇవ్వడం జరిగింది ఈ భూమి ని గుర్తు తెలియని వ్యక్తులు పైపులు వేసి కబ్జా చేస్తున్నారు వారిపై చట్టపరమైన యాక్షన్ తీసుకొని రాజీవ్ గాంధీ ఫంక్షన్ హాల్ కి కేటాయించిన భూమి ఎస్సీ వాళ్ళకి ఇవ్వవలసిందిగా కోరుతున్నామ్, ఆల్ ఇండియా దళిత సేన నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ హౌసా జెంట్స్ మీడియా పత్రికకు ఎలక్ట్రానిక్ మీడియా తెలియజేస్తున్నాం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వారికి డిప్యూటీ సీఎం కి రెవెన్యూ మినిస్టర్ ఫిర్యాదు చేయడం జరిగింది . డాక్టర్ ఐజ జేమ్స్ తెలిపారు. కబ్జా కు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని జేమ్స్ డిమాండ్ చేశారు.

## సనాతన హిందూ ధర్మ సలహాదారుగా నియామకం



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా (నవభూమి బ్యూరో)** :మేడ్చల్ జిల్లా స్థానిక రాజ బొల్లారం సమీపంలో ఉన్న శ్రీ లక్ష్మీ దుర్గ సరస్వతి దేవాలయ వ్యవస్థాపకులైనటువంటి శ్రీ పరిపూర్ణానంద యాజ్ఞ వాల్క్య స్వామివారిని సనాతన హిందూ ధర్మ పరిరక్షణ ప్రధాన సలహాదారుగా నియమించడం జరిగినట్లు శ్రీ రామానుజ యాగ్నిక పీఠం దక్షిణ భారతదేశ అధ్యక్ష కార్యదర్శులు గోవర్ధనం ప్రవీణ్ కుమార్ ఆచార్యులు తిరుమల మనోహరాచార్య ఉత్తర్వులు జారీ చేశారు.మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రాజ బొల్లారం తండా వద్ద గల శ్రీ లక్ష్మీ దుర్గ సరస్వతి దేవాలయ ఆనవంశిక ధర్మకర్తలైన శ్రీ దరిపల్లి సంపత్ కుమార్ ని భాగ్యనగర కన్వీనర్ గా నియమిస్తున్నట్లు సనాతన హిందూ ధర్మ రాష్ట్ర కార్యదర్శి తిరుమల మనోహర ఆచార్య ఉత్తర జారీ చేశారు.



## కొమరం భీమ్ ఆశయ సాధనకై యువత కృషిచేయాలి

### ■ బిసి హక్కు మహా సభను విజయవంతం చేయాలి



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 22:(నవభూమి ప్రతినిధి):** నిజాంపేట్ పరిధిలోని ఇంద్రన్న కాలనీలో సిపిఐ ఆధ్వర్యంలో విప్లవ వీరుడు కొమరం భీమ్ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ అడివిలో పుట్టి, అడవిలో బతికి, అడవికోసం పోరాటం చేసి అడవిలో చనిపోయిన అడవి బిడ్డ గిరిజన జాతి పోరాట యోధుడు, ఆదిలాబాద్ గోండు జాతి ఉద్యమ నాయకుడు, తెలంగాణ సాయుద పోరాట విప్లవ వీరుడు కొమరం భీమ్ అని కొనియాడారు. జల్ జంగిల్ జమిన్ నినాదాన్ని ఆయుధంగా చేసుకొని ఆదివాసుల హక్కులకు ప్రతికగా నిలిచి, ఆదివాసులకు జీవనధారమైన భూమిని, అడవులను, నిరును కాపాడేందుకై బలమైన పోరాటం చేసిన ఆదివాసీ మణిపూస కొమరం భీమ్ అని అన్నారు. కనుక అయన ఆశయా సాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు ఆశీ.యాదయ్య, శేషయ్య, సైదులు, ఖాజా, రసీద్ లక్ష్మయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

**మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా,నాయకులు పాలభిందెల శ్రీనివాస్ పిలుపు**

ఈ నెల 23న బీసీ హక్కుల సాధన సమితి మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా3వ మహాసభలను నీలం రాజశేఖర్ రెడ్డి భవన్, కాప్రలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు,జిల్లాలో ఉన్న 15 మండలాల నుండిబీసీ ప్రతినిధులు, బీసీ నాయకులు అధిక సంఖ్యలో ఈ మహాసభలకు హాజరు అవుతున్నట్లు తెలిపారు,

ఈ మహాసభలకు ముఖ్య అతిధులుగా సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర బాద్యులు,ఎన్.బాలమల్లేష్, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు వెంకట్రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి రొయ్యల కృష్ణమూర్తి పాల్గొంటున్నారని తెలిపారు,ఈ మహాసభలో ముఖ్యంగా బీసీ సమస్యలపై చర్చించి భవిషత్తు ఉద్యమ కార్యచరణప్రకటిస్తారని, రాష్ట్ర ప్రభుత్వం బీసీ కుల గణన వెంటనే చేపట్టి పూర్తి చేయాలనీ, స్థానిక సంస్థల ఎన్నికలల్లో బీసీ లకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసి గ్రామ పంచాయితీ సర్ పంచ్, వార్డ్ సభ్యుల ఎన్నికలను తక్షణమే నిర్వహించాలని, రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయితీల్లో గత 7, 8 నెలల నుండి అధికారుల పాలనతో ప్రజా అభివృద్ధి సంక్షేమకార్యక్రమాలు కుంటుపడుతున్నాయని, అధికారుల నిర్లక్ష్యం వల్లప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురివుతున్నారని తెలిపారు,



బీసీ ల అభివృద్ధి, సంక్షేమం, స్వయం ఉపాధి అవకాశల కోసం, తదితర సమస్య పరిస్కారం కోసం సమావేశంలో చర్చింది భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని, మేడ్చల్ జిల్లాలోని మండల, గ్రామాల నుండి బీసీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ నెల 23 న నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ కాప్రలో జరుగు బీసీ హక్కుల సాధన సమితి మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలనీ బీసీ హక్కుల సాధన సమితి జిల్లా నాయకులు పాలభిందెల శ్రీనివాస్,తెలిపారు,

## టీయూడబ్ల్యూజేలో టీఎస్ యూడబ్ల్యూజే నేతలు

### ■ శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ సమావేశంలో పలువురు చేరికలు

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, అక్టోబర్ 22:** టీఎస్ యూడబ్ల్యూజే-ఐజేయూ నుండి పలువురు జర్నలిస్ట్ నాయకులు టీయూడబ్ల్యూజేలో చేరారు. చందానగర్ లోని పీజేఆర్ స్టేడియంలో మంగళవారం శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పైళ్ల విఠల్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్, ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు యు.రమేష్ సాగర్, కార్యవర్గ సభ్యులు, టీయూడబ్ల్యూజే నాయకులు, సీనియర్ జర్నలిస్టుల సమక్షంలో టీఎస్ యూడబ్ల్యూజే-ఐజేయూ ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు కె.శ్రీనివాస్ గౌడ్, మాజీ ప్రధాన కార్యదర్శి అశోక్ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు సత్యనారాయణ, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు మల్లేష్, కుమార్, తదితరులు టీయూడబ్ల్యూజేలో చేరారు. ఈ సందర్భంగా కొత్తగా యూనియన్ లో చేరిన వారిని శాలువాతో సత్కరించి సాదరంగా ఆహ్వానించారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు, మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మెట్లు జగన్ రెడ్డి, టెంజు సలహాదారుడు గంగిరెడ్డి రవీందర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ మాజీ ప్రధాన కార్యదర్శి పుట్ట వినయ్ కుమార్ గౌడ్, కోశాధికారి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు గొడుగు శ్రీనివాస్, సురేష్, ఖదీర్, రాజు, టెంజు అధ్యక్షుడు పి.సాగర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కె.కిశోర్ కుమార్, ప్రధాన సలహాదారులు ఎంఎం బేగ్, మారుతి కుమార్, సహాయ కార్యదర్శులు ఎల్లేష్, రాజేష్ గౌడ్, మల్లేష్ గౌడ్, అనిల్ కుమార్, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు, టీయూడబ్ల్యూజే నాయకులు సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.





### విద్యార్థి విభాగం నాయకులకు దిశానిర్దేశం చేసిన

## దుండిగల్  బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 22:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ గండిమైసమ్మలోని జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ గారి ఆదేశాల మేరకు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమెల్సీ శంభీపూర్ రాజు , ఏమ్మెల్యే కేపీ వివేకానంద్ బీఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ గార్ల సూచనల మేరకు ఈరోజు బీఆర్ఎస్వీ నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, బీఆర్ఎస్వి మాజీ ప్రధాన కార్యదర్శి శంభీపూర్ క్రిష్ణ గారు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అనేది తెలంగాణ ప్రజల గొంతుక అని తెలంగాణ కోసమే టీఆర్ఎస్ ఆవిర్భవించిందని, ఉద్యమ సమయంలో కీలక పాత్ర పోషించిన ఏకైక పార్టీ కొనియాడారు. స్థానిక ప్రజా ప్రతినిధులు సహకారంతో నూతన కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. రానున్న రోజుల్లో మంచి భవిష్యత్ ఉంటుందని, ఎంతో మంది విద్యార్థులను ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఎంపీలు, కార్పొరేషన్ చైర్మన్లుగా తీర్చిదిద్దిన పార్టీ బీఆర్ఎస్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి నియోజకవర్గ ప్రెసిడెంట్ అఖిల్, వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ నాయక్, సందీప్, దినేష్, కిరణ్, రతన్, రాజు యాదవ్, సందీప్, మోసిన్, రోషన్, తదితరులు పాల్గొన్నారు.



# గంగుల కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ వద్దిరాజు



హైదరాబాద్, అక్టోబర్ 22, నవ భూమి ప్రతినిధి: ఎంపీ రవిచంద్ర మంగళ వారం రాత్రి కరీంనగర్ లోని గంగుల నివాసానికి వెళ్లి నర్సమ్మ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు, ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.లినర్సమ్మ కుమారులు గంగుల సుధాకర్, గంగుల వెంకన్న, వారి కుటుంబ సభ్యులను ఎంపీ వద్దిరాజు ఓదార్చారు, పరామర్శించారు,తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.లిఅలాగే, ఎంపీ రవిచంద్ర కుమారుడు నిఖిల్ చంద్ర కోడలు అనీల,సమీప బంధువులు ఆకుల రాజయ్య,బర్మా చక్రపాణి తదితరులు నర్సమ్మ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

# అగ్రికల్చర్ ఎక్సటెన్షన్ అధికారులను సస్పెండ్ చేయడం అన్యాయం

## మాజీ ఉద్యోగసంఘాల చైర్మన్ దేవిప్రసాద్

హైదరాబాద్, అక్టోబర్ 22, నవ భూమి ప్రతినిధి.వ్యవసాయ శాఖ లో 156 మంది అగ్రికల్చర్ ఎక్సటెన్షన్ అధికారులను సస్పెండ్ చేయడం అన్యాయం, 2600 అధికారులను డిజిటల్ సర్వే చేయాలని ప్రభుత్వం కొంత కాలం గా వేధిస్తున్నది, పనిభారం అధికంగా ఉందని దశలవారీగా సర్వే ఏర్పాట్లకు అనుమతి ఇవ్వాలనిఎన్నిసార్లు చెప్పినప్పటికీ సమస్యను పరిష్కరించకుండా వేధింపులకు పూనుకోవడం సరికాదు, వేరే కారణాలతో 31జిల్లాలో 5గురు చొప్పున, మేడ్చల్ జిల్లా నుండి ఒక్కరిని మొత్తం 156 అధికారులను సస్పెండ్ చేయడం సరికాదు, రాష్ట్ర చరిత్ర లోఇలాంటి ఘటన చోటుచేసుకోవడం తొలిసారి, రైతు భరోసా ఇవ్వకుండా ఒకవైపు రైతులను ఇబ్బంది కి గురిచేస్తున్నది, ఉద్యోగుల తో చర్చించి పనిభారాన్ని తగ్గించి వేధింపులు ఆపాలని డిమాండ్ చేస్తున్నాం, సస్పెన్షన్ ఉత్తర్వులు ఎత్తివేయాలని దేవీ ప్రసాద్ డిమాండ్ చేశారు.

# నిజాంపేట్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా.: కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 22:(నవభూమి ప్రతినిధి)నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలువురు కార్పొరేటర్లు ఈరోజు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ నివాసంవద్దమర్యాదపూర్వకంగా కలిశారు. నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి లో నెలకొన్న సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై మాజీ ఎమ్మెల్యేకి వివరించారు. కార్పొరేషన్ లో నెలకొన్న ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని వారికి ఆయన హామీ ఇచ్చారు. పలు బస్తీలు, కాలనీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ ని కలిసి పలు సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. పలువురు పలు శుభకార్యాలకు ఆహ్వాన పత్రికలు అందజేశారు.







# నిజాంపేట్ కార్పొరేషన్ రోడ్ల ఆక్రమణలు అరికట్టండి

## ■ బిజెపి మాజీ అధ్యక్షులు ఆకుల సతీష్









కుత్బుల్లాపూర్, అక్టోబర్ 22: (నవభూమి ప్రతినిధి), నిజాంపేట్ ప్రశాంతి హిల్స్, సర్వే నెంబర్ 89 రోడ్డు ఆక్రమణ, అక్రమ నిర్మాణం వల్ల కాలనీ ప్రజలు నడవడానికి డ్రైనేజ్ వాటర్ వెళ్లడానికి కూడా ఇబ్బందికరమైన పరిస్థితులు తలెత్తడం మరియు 2019లో అనుమతులు తీసుకొని, 2021 లోపు నిర్మాణం చేయకుంటే నిర్మాణ అనుమతులు రద్దు అవుతాయి, కానీ సరైన లేఔట్ కాకుండా, అనుమతులు రద్దయి అవకాశ మున్న, రోడ్డు ఆక్రమణ పై కాలనీ ప్రజలు పలు మార్లు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోకుండా, ఆక్రమణకు గురైన రోడ్డుని పునరుద్ధరించాలని, అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని కాలని ప్రజలతో ప్రజలతో కలిసి ఫిర్యాదు మరియు అదేవిధంగా ప్రగతి నగర్ ,సర్వేనెంబర్149 చూపిస్తూ, సర్వేనెంబర్ 151లో రోడ్ ఆక్రమించుకొని టిఆర్ఎస్ నేత అనుమతులు, అక్రమ నిర్మాణం పై పలుమార్లు ఫిర్యాదు చేసిన మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోకుండా సహకరిస్తున్నారు 178,179 శ్రీకృష్ణ గార్డెన్ వెనుక సైడ్ రోడ్ ఆక్రమించుకొని, అక్రమా అనుమతులు, భారీ నిర్మాణంపై పలుమార్లు ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు కూడా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోకుండా సహకరించడం వల్ల భవిష్యత్తులో రోడ్డు కూడా మిగిలే పరిస్థితి లేదని, తక్షణమే రోడ్ల ఆక్రమించుకొని అక్రమ అనుమతులు పొంది నిర్మాణాలపై తక్షణమే చర్యలు తీసుకొని రోడ్లను పునరుద్ధరించాలని ఆకుల సతీష్ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ ఎస్సీని ఫిర్యాదు చేయడం కాకుండా టౌన్ ప్లానింగ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో అరుణ్, కుమార్ గౌడ్, వివిధ కాలనీల ప్రజలు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ చొరవతో

# రోడ్డు పనులకు 15.50 లక్షలు మంజూరు





కుత్బుల్లాపూర్ అక్టోబర్ 22:(నవభూమి ప్రతినిధి) గాజులరామారం 125 డివిజన్ లోని కైసర్ నగర్ లో రోడ్లు అధ్వాన్నంగా ఉండడంతో, స్థానికులకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతుండటం తో....ఈ విషయాన్ని కైసర్ నగర్ వాసులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. కూన శ్రీశైలం గౌడ్ ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి... ఇంచార్జ్ మంత్రివర్యులు శ్రీధర్ బాబు, జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించి ప్రభుత్వం తరపున సిసి రోడ్ నిర్మాణానికి 15.50 లక్షలు మంజూరు చేసింది. మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ చొరవతో 15.50 లక్షలు మంజూరు కావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ, రోడ్లను పరిశీలించడానికి విచ్చేసిన కూన శ్రీశైలం గౌడ్ గారు స్థానికులు ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుత కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే సమస్యలను పట్టించుకో కుండా , పాలనను గాలికి వదిలేశారని కాలనీ వాసులు మండిపడ్డారు. నియోజకవర్గంలో పనులు జరగకుండా అడ్డుపడుతున్న ఎమ్మెల్యే... ప్రభుత్వా నికి చెడ్డ పేరు వచ్చేలా చూస్తున్నారని విమర్శిం చారు. బస్తీల్లో మౌలిక సౌకర్యాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మాజీ ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ తౌసీఫ్, జమీల్ పాషా, జబ్బార్, రాములు, దావూద్, సలీం, రంగయ్య, ఫయాజ్, హబీబ్, భవాని, శ్రీనివాస్, రసూల్, ఖాజా భాయ్, మున్నా, ముక్తార్, అక్రమ్, అలీం, మహబూబ్, బుచ్చిరెడ్డి, మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ముత్యాలమ్మ' ఘటనపై ప్రభుత్వం సీరియస్

## ■ మంత్రి కొండా సురేఖ



హైదరాబాద్, అక్టోబర్ 22, నవ భూమి ప్రతినిధి. తెలంగాణ గంగా జమునా సంస్కృతికి విఘాతం కలిగించే చర్యలను ఏమాత్రం సహించబోమని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖా మాత్యులు శ్రీమతి కొండా సురేఖ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు, సంస్థలు, వ్యక్తులు ఎవరూ దేవాలయాలపై రాజకీయాలు చేయవద్దని మంత్రి సురేఖ విజ్ఞప్తి చేశారు. దైవాన్ని మతాల ప్రాతిపదన విభజించవద్దని హితవు పలికారు. చారిత్రకమైన ఈ హైదరాబాద్ నగరం మత సామరస్యతకు, సర్వమతాల సంరక్షణకు ఆలవాలంగా ఉండి, గంగా జమునా తెహజీబ్ ను కాపాడుకుంటూ వస్తుందని మంత్రి సురేఖ అన్నారు. సికింద్రాబాద్ లోని దేవాలయం లో 'ముత్యాలమ్మ విగ్రహ ధ్వంసం' ఘటనను రాష్ట్ర ప్రభుత్వం చాలా సీరియస్ గా తీసుకున్నదని అన్నారు. ఈ ఘటన జరిగిన వెంటనే నిందితున్ని అరెస్టు చేశామని గుర్తు చేశారు. నిందితునికి చట్టపరంగా కఠిన శిక్ష పడేలా చూస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ సర్కారు చేతల ప్రభుత్వమని, మాటల ప్రభుత్వం కాదని మంత్రి స్పష్టం చేశారు.

ఈ ఘటనలో కొంతమంది అల్లరి మూకలు చేరి, మతసామరస్యతకు భంగం కలిగేలా చేస్తున్నార న్నారు. ప్రతిపక్షాలు ఈ అంశాన్ని రాజకీయం చేయడం సరికాదన్నారు. ఘటన జరిగిన వెంటనే ప్రభుత్వం ఎక్కడా నిర్లక్ష్యం వహించకుండా చర్యలు చేపట్టిందని అన్నారు. సంఘటన జరిగిన వెంటనే అక్కడికి దేవాదాయ శాఖ అధికారులను పంపించి సమగ్ర వివరాలు సేకరించినట్టు మంత్రి తెలిపారు. ఈ రోజు నిర్మాణ పనులు కూడా ప్రారంభమయ్యాయని అన్నారు. మిగతా పార్టీల మాదిరి తాము గుడుల పై, ప్రజల నమ్మకాల పై రాజకీయాలు చేయదలుచు కోలేదని మంత్రి స్పష్టం చేశారు రేపు దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు సికంద్రాబాద్ లోని ముత్యాలమ్మ దేవాలయాన్ని సందర్శించాలని ఆదేశించినట్టు మంత్రి సురేఖ వెల్లడించారు. ఇటువంటి ఘటనల పట్ల దేవాదాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సంయమనం పాటించా లనీ, హైదరాబాద్ నగర మత సామరస్యాన్ని కాపాడాలనీ మంత్రి సురేఖ ప్రజలకు పిలుపునిచ్చారు.